రిపోర్టర్లు కావలెను

పత్రికా రంగంలోకి అడుగుపెట్టి 12 వసంతాల పూర్తి చేసుకుని ప్రింటింగ్ కాబోతున్న మన శ్రీ చక్ర పేపర్ నందు కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లా నందు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు డివిజనల్ రిపోర్టర్లు మండల రిపోర్టర్లు కావలెను.

స్టేట్ బ్యూరో : 9963361675

https://www.sreechakranews.com

శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 274 | కర్నూలు | శనివారం, 17 ఫిబ్రవరి 2024

పేజీలు 8 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

రిపోర్టర్లు కావలెను

రాష్ట్రవ్యాప్తంగా ప్రింటింగ్ రంగంలోకి అడుగుపెట్టిన మన శ్రీ చక్ర పేపర్ ఇప్పుడు మన గుంటూరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి జిల్లాల నందు బ్యూరో ఇన్ చార్జీలు స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండల రిపోర్టర్ కావలెను

స్టేట్ బ్యూరో : 9963361675

రాజధానిని కావాలనే తొక్కిపెట్టారు

- **ఇప్పుడేమో హైదరాబాద్ అంటూ పల్లవి**
- **రాజధాని ఫైల్ సినిమాతో జగన్ ఉక్కిరిబిక్కిరి**
- **టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శ**

విజయనగరం, ఫిబ్రవరి16(శ్రీచక్ర):

అమరావతిని అటకెక్కించిన వైసిపి ఇప్పుడు మళ్లీ హైదరాబాద్ పాటపాడుతోందని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. రాజధాని కట్టడం వారికి ఇష్టం లేదని తేలిందన్నారు. మరో ఐదేళ్లు ఏపీకి హైదరాబాద్ రాజధానిగా ఉండాలని వైసీపీ నేతలు కోరుతున్నారని... అంటే ఏపీకి రాజధాని కట్టలేరని తెలిపోయిందని, ఉన్న రాజధాని చెడగొట్టారని.. ఇప్పుడు హైదరాబాద్ రాజధానిగా కావాలని కోరుతున్నారని లోకేష్ విమర్శించారు. శుక్రవారం విజయనగరం జిల్లా, నెల్లిమర్లలో శంఖారావం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిల్డప్ బాబాయ్ జగన్‌కు 'యాత్ర-2 ' సినిమా కావాలి కానీ 'రాజధాని ఫైల్స్' వద్దంటా...! యాత్ర 2 సినిమా ఇప్పటికే వైసీపీ అంతిమ యాత్రగా మారిందన్నారు. రాజధాని ఫైల్స్ సినిమా ఆడుతున్న అన్ని థియేటర్ల వద్దకు సీఎం జగన్ పోలీసులను పంపించి లాక్ చేయమని చెప్పారట.. ఎంత పిరికివాడో ఒక సారి అందరూ ఆలోచించాలని నారా లోకేష్ అన్నారు. ఈ మధ్య ముఖ్యమంత్రి ఒక్క విషయంలో నిజం చెప్పారని, తనకు స్టార్ క్యాంపైనర్స్ లేరని.. ప్రజలే తనకు స్టార్ క్యాంపైనర్లని.. ఈ ఒక్క విషయం మాత్రం నిజం చెప్పార్నారు. జగన్... సమయం తేదీ ఫిక్స్ చేయాలని వైసీపీ తెరిచిన భూం.. భూం.. షాపులకు వెళదామని, అక్కడ తాగుబోతులు సీఎం గురించి ఏం మాట్లాడుతున్నారో విందామని నారా లోకేష్ .. సీఎం జగన్‌కు సవాల్ చేశారు. తన చాలెంజ్‌ను స్వీకరిస్తారా? అంటూ సభా ముఖంగా లోకేష్ ప్రశ్నించారు. కాగా నెల్లిమర్లలో నారా లోకేష్ శంఖారావం సభకు టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. నెల్లిమర్ల నుంచి రామతీర్థం వరకు రోడ్లన్నీ పసుపు మయం అయ్యాయి. కాగా 'రాజధానిఫైల్స్' సినిమా రిలీజ్‌కు అడ్డంకులు తొలగిపోయాయి. రాజధాని విడుదలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సెన్సార్ బోర్డ్ సర్టిఫికేట్‌లు, రికార్డ్‌లు సక్రమంగానే ఉన్నాయని కోర్టు చెప్పింది. అయితే ఈ చిత్రం విడుదలను నిలిపివేయాలంటూ వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. గురువారం కోర్టు స్టే విధించింది. మరోసారి శుక్రవారం విచారణకు రాగా... సీఎం, ప్రభుత్వం ఇమేజ్‌ను దెబ్బ తీసే విధంగా సినిమా ఉందని పిటిషన్ తరపున న్యాయవాది కోర్టుకు చెప్పారు. స్టేను కొనసాగించాలని కోరారు. అయితే స్టే కొనసాగించేందుకు ధర్మాసనం తిరస్కరించింది. నిరభ్యంతరంగా సినిమాను విడుదల చేసుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసింది.

రైతులకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం పనిచేస్తోంది

- **బ్యాంకు రుణాలు పొందేందుకు రైతులకు కేంద్రం 'గ్యారంటీ'**
- **ఆందోళనల నేపథ్యంలో పీఎం కీలక వ్యాఖ్యలు**

హర్యానా, ఫిబ్రవరి16(శ్రీచక్ర):

రైతు ఉద్యమ నేపథ్యంలో హర్యానాలో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. రైతులకు మేలు చేసే పథకాలపై కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని శుక్రవారం అన్నారు. రైతుల బ్యాంకు రుణాలకు తమ ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చిందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. శుక్రవారం నాలుగో రోజుకు చేరిన రైతుల ఆందోళన నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేశారు. హర్యానా రేవారిలో ఎయిమ్స్‌కి శంకుస్థాపన చేసిన ప్రధాని మోడీ, కేంద్రంలోని తమ బీజేపీ ప్రభుత్వం రైతులకు ప్రయోజనాలు అందించేందుకు పనిచేస్తుందని అన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించిన ప్రధాని మోడీ, కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంపై పలుమార్లు విమర్శలు గుప్పించారు. బ్యాంకుల నుంచి రుణాలు పొందేందుకు కేంద్రం రైతులకు 'గ్యారంటీ' ఇచ్చిందని, ఇంతకు ముందు వాటిని తిరస్కరించారని ప్రధాని అన్నారు. కాగా పంటకు కనీస మద్దతు(ఎంఎస్‌పీ) చట్టంతో సహా 12 హామీలను అమలు చేయాలని కోరుతూ రైతులు రోడ్డెక్కారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు 'ఢిల్లీ ఛలో' పేరుతో దేశ రాజధాని ముట్టడికి పిలుపునిచ్చారు. అయితే, వీరందరిని హర్యానా-ఢిల్లీ బోర్డర్‌లో పోలీసులు, కేంద్ర బలగాలు అడ్డుకున్నాయి. కేంద్రమంత్రులు, రైతు సంఘాల నేతలతో పలుమార్లు చర్చలు జరిపినప్పటికీ ఆందోళన విరమణపై హామీ రాలేదు.

ఘనంగా మలయప్ప స్వామి రథోత్సవం

మాఢవీధుల్లో పోటెత్తిన భక్తులు

తిరుమల, ఫిబ్రవరి16(శ్రీచక్ర) :

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి రథసప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు. రథ సప్తమి అంటే సూర్యభగవానుడి జయంతి అని అర్థం. సమస్త జీవకోటి మనుగడకు మూలం ఆదిత్యుడు.వీరి కోసం టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమాన్ని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈవో ధర్మా రెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణ స్వామి దంపతులు ఈ వేడుకలో పాల్గొన్నారు.అలాంటి రవిపై మలయప్ప స్వామి అధిరోహించి సకల చరాచర సృష్టిని సాఫీగా నడిపించేందుకు సూర్యప్రభ వాహనంపై అధిరోహిస్తారు. ఈ రథసప్తమికి తిరుమలలో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఆ దేవదేవుడు అన్ని రకాల వాహనాలపై మాడవీధులలో ఊరేగుతారు.ఒకే రోజు అన్ని రకాల వాహనసేవలు నిర్వహించడం కారణంగా దీనిని మినీ బ్రహ్మోత్సవం అని కూడా పిలుస్తారు. రథసప్తమి కారణంగా తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రీనివాసుని కృపాకటాక్ష వీక్షణాల కోసం స్వామి సేవలో తరించారు భక్తులు.గోవిందునికి దారపొడవునా నీరాజనాలు అందజేశారు. ఈ విశిష్ఠమైన పర్వదినాన్ని పురస్కరించుకుని సామాన్యులే కాకుండా వీఐపీలు కూడా తిరుమల వేంకటేశుని దర్శనానికి క్యూ కట్టారు. దీంతో భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది.

గ్రీస్‌లో స్వలింగ వివాహాలకు గ్రీన్ సిగ్నల్

బిల్లుకు గ్రీస్ పార్లమెంట్ ఆమోదం

గ్రీస్,ఫిబ్రవరి16(ఆర్ఎన్ఎ):

గ్రీస్ పార్లమెంట్ గురువారం స్వలింగ పౌర వివాహాలను అనుమతించే బిల్లును ఆమోదించింది,హక్కుల మద్దతుదారులకు ఇది ఒక గొప్ప విజయం. పార్లమెంట్‌లోని వీక్షకులు, ఏథెన్స్ వీధుల్లో ప్రజలు హర్షధ్వానాలతో స్వాగతం పలికారు. ఈ చట్టం స్వలింగ జంటలకు వివాహం చేసుకోవడానికి అనుమతినిస్తుంది. అలాగే పిల్లలను దత్తత తీసుకునే హక్కును ఇస్తుంది. సామాజికంగా సంప్రదాయవాద దేశంలో వివాహ సమానత్వం కోసం %బా+దీ% సంఘం దశాబ్దాలుగా ప్రచారం చేసిన తర్వాత ఈ ఫలితం వచ్చింది. అటువంటి యూనియన్లను అనుమతించిన మొదటి ఆర్థడాక్స్ క్రైస్తవ దేశాలలో గ్రీస్ ఒకటి. "ఇది చారిత్రాత్మక క్షణం. ఇది సంతోషకరమైన రోజు" అని స్వలింగ తల్లిదండ్రుల గ్రూప్ రెయిన్‌బో ఫ్యామిలీస్ హెడ్ స్టెల్లా బెలియా పేర్కొన్నారు. 300 సీట్ల పార్లమెంటులో 176 మంది శాసనసభ్యులు ఈ బిల్లును ఆమోదించారు. అధికారిక ప్రభుత్వ గెజిట్‌లో ప్రచురించడమే తరువాయి. దీంతో ఇది చట్టంగా మారుతుంది. ప్రధాన మంత్రి కైరియాకోస్ మిత్సోటాకిస్ సెంటర్-రైట్ న్యూ డెమోక్రసీ పార్టీ సభ్యులు బిల్లుకు గైర్హాజరయ్యారు. కొంతమంది వ్యతిరేకంగా ఓటు వేసినప్పటికీ.. క్రాస్-పార్టీ ఐక్యత, వామపక్ష ప్రతిపక్షాల నుంచి తగినంత మద్దతు పొందడంతో బిల్ పాస్ అయ్యింది.

ఏడో రోజు అసెంబ్లీ సమావేశాలు

- **వాయిదా తీర్మానం తిరస్కరణ**

హైదరాబాద్,ఫిబ్రవరి16(శ్రీచక్ర) :

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఏడవ రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలవగానే స్పీకర్ గడ్డం ప్రసాద్ జీరో అవర్‌ను మొదలుపెట్టారు. కాగా.. పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై అసెంబ్లీలో చర్చ జరపాలని, రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు కేంద్రానికి లేఖ రాయాలని బీజేపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. మరోవైపు ఈరోజు సభలో బీసీ కుల గణనపై ప్రభుత్వం తీర్మానం ప్రవేశ పెట్టింది. అలాగే అసెంబ్లీలో ఇరిగేషన్‌పై సర్కార్ శ్వేత పత్రం విడుదల చేయనుంది. ఈరోజు ఇరిగేషన్‌పై స్వల్ప కాలిక చర్చ జరుగనుంది. ఇరిగేషన్‌పై అధికార ప్రతిపక్షాల మధ్య వాడివేడిగా చర్చ జరిగే అవకాశం ఉంది. నిన్న సభలో కాగ్ రిపోర్టును ప్రభుత్వం ప్రవేశపెట్టగా.. కాగ్ రిపోర్టులో కూడా కాళేశ్వరంపై అనేక ఆరోపణలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అనేక అవకతవకలు జరిగినట్లు కాగ్ ప్రస్తావించింది. ఈరోజు ఇరిగేషన్ చర్చలో కాగ్ రిపోర్ట్ ప్రధాన అస్త్రంగా మారనుంది. మేడిగడ్డ కుంగిన విధానంపై ప్రభుత్వం సభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయనుంది.

కొమురవెల్లి రైల్వే స్టేషన్‌కు కిషన్ రెడ్డి శంకుస్థాపన

- **మల్లన్నను దర్శించుకునే భక్తులకు మంచి సౌకర్యం**
- **వెల్లడించిన కేంద్రమంత్రి**

2

దేశంలోనే తొలి డ్రైవర్ రహిత మెట్రో రైలు

చెన్నై పోర్టులో దిగుమతి అయిన రైలు

చెన్నై, ఫిబ్రవరి16(శ్రీచక్ర) :

దేశంలోనే తొలి డ్రైవర్ రహిత మెట్రో రైలు బెంగళూరు చేరింది. చైనా నుంచి గత వారం ఈ రైలు చెన్నై పోర్టులో దిగుమతి అయింది. ఆరు బోగీలు ఉన్న ఈ మెట్రో రైలును బెంగళూరు ఎలక్ట్రానిక్స్ సిటీలో అసెంబుల్ చేస్తారు. చైనా ఇంజనీర్ల సమక్షంలో రైలు బిగింపు జరగనుంది. నమ్మ మెట్రో ఎల్లో లైన్‌లోని జయదేవ ఆస్పత్రి, సిల్క్ బోర్డ్ జంక్షన్, ఎలక్ట్రానిక్స్ సిటీ మీదుగా ఆర్వీ రోడ్డును బొమ్మ సంద్రతో కలిపే 19.15 కిలోమీటర్ల మార్గంలో ట్రయల్ రన్ నిర్వహిస్తారు. నమ్మ మెట్రోకు మొత్తం 216 కోచ్‌లను అందించేందుకు చైనా ప్రభుత్వానికి చెందిన సీఆర్ఆర్సీ నాన్జింగ్ పుజెన్ కంపెనీ లిమిటెడ్ 2019లోనే ఒప్పందం చేసుకుంది. దాని విలువ మొత్తం రూ.1578 కోట్లు. లఖ్‌నవూకి చెందిన రిసెర్చి డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 32 పరీక్షలు నిర్వహిస్తామని బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ మిలిటెడ్ తెలిపింది. మే నాటికి రెండు రైళ్లు, ఆ తర్వాత ప్రతి నెలా రెండు రైళ్ల చొప్పున అందుతాయని భావిస్తోంది. ఈ ఏడాది చివర్లో డ్రైవర్ రహిత మెట్రో రైలు బెంగళూరు వాసులకు అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర

కెనడాలో హైదరాబాద్ విద్యార్థి మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి16(ఆర్ఎన్ఎ):

ఉన్నత చదువుల కోసం కెనడాకు వెళ్లిన హైదరాబాద్ విద్యార్థి కార్డియాక్ అరెస్టుతో మృతి చెందాడు. విద్యార్థి మృతదేహాన్ని హైదరాబాద్‌కు తీసుకొచ్చేందుకు సాయం చేయాలంటూ కేంద్ర మంత్రి ఎస్. జైశంకర్‌ను విద్యార్థి కుటుంబం అభ్యర్థించింది. వివరాల్లోకెళ్తే.. హైదరాబాద్‌కు చెందిన షేక్ ముజమ్మిల్ అహ్మద్ (25) అనే విద్యార్థి ఉన్నత చదువుల నిమిత్తం 2022లో కెనడా వెళ్లాడు. అక్కడ ఒంటారియాలోని కిచెనర్ సిటీలో ఉన్న వాటర్లూ క్యాంపస్‌లో కొనెస్టోగా కాలేజీలో ఐటీ మాస్టర్స్ డిగ్రీ చదువుతున్నాడు. అయితే గత వారం రోజులుగా అహ్మద్ జ్వరంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం (ఫిబ్రవరి 16) కార్డియాక్ అరెస్టుతో ప్రాణాలు కోల్పోయాడు. అహ్మద్ మృతి చెందిన విషయాన్ని అతడి స్నేహితుడు హైదరాబాద్‌లోని కుటుంబసభ్యులకు ఫోన్ చేసి సమాచారమిచ్చాడు. మజ్లిస్ బచావో టెహ్రెక్ (ఎంబీటీ) పార్టీ అధికార ప్రతినిధి అజ్మద్ ఉల్లా ఖాన్ ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. గత వారం నుంచి అహ్మద్ జ్వరంతో బాధపడుతున్నాడని, అయితే గుండె ఆగిపోవడంతో అహ్మద్ మరణించినట్లు అతని స్నేహితుడి నుంచి అతని కుటుంబానికి కాల్ వచ్చిందని ఆయన పోస్టులో తెలిపారు. ఈ వార్త విన్న అహ్మద్ తల్లిదండ్రులు, మొత్తం కుటుంబ సభ్యులు షాక్‌కు గురయ్యారు. అతని మృత దేహాన్ని వీలైనంత త్వరగా తిరిగి హైదరాబాద్‌కు పంపమని %ఱశీతీశీత్శీజ+×%ని దయచేసి అడగండి అంటూ పోస్టులో తెలిపారు. అలాగే కేంద్ర మంత్రి జైశంకర్‌ను అభ్యర్థిస్తూ మృతుడి కుటుంబ సభ్యులు రాసిన లేఖను కూడా ఆయన తన పోస్టులో జత చేశాడు. వీలైనంత త్వరగా మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని కేంద్రాన్ని కోరారు. కాగా హైదరాబాద్ లంగర్‌హౌజ్ హాషీమ్‌నగర్‌కు చెందిన మరో విద్యార్థి అమెరికాలోని చికాగోలో దాడికి గురైన సంగతి తెలిసిందే. ఈ నెల ఆరంభంలో చికాగోలో భారతీయ విద్యార్థి సయ్యద్ మజాహిర్ అలీపై ఇటీవల దుంగడులు దారుణంగా దాడి చేశారు. తీవ్ర గాయాలతో, రక్తం కారుతున్నట్లు ఉన్న వీడియోలు అలీ సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఈ మేరకు తనపై జరిగిన దాడిని అలీ వీడియో ద్వారా వివరించాడు. దీనిపై స్పందించిన చికాగోలోని భారత కాన్సులేట్ అతడికి అవసరమైన సాయం అందిస్తామని హామీ ఇచ్చింది. కాగా హైదరాబాద్ లంగర్‌హౌజ్ హాషీమ్‌నగర్‌కు చెందిన మరో విద్యార్థి అమెరికాలోని చికాగోలో దాడికి గురైన సంగతి తెలిసిందే. ఈ నెల ఆరంభంలో చికాగోలో భారతీయ విద్యార్థి సయ్యద్ మజాహిర్ అలీపై ఇటీవల దుంగడులు దారుణంగా దాడి చేశారు. తీవ్ర గాయాలతో, రక్తం కారుతున్నట్లు ఉన్న వీడియోలు అలీ సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఈ మేరకు తనపై జరిగిన దాడిని అలీ వీడియో ద్వారా వివరించాడు. దీనిపై స్పందించిన చికాగోలోని భారత కాన్సులేట్ అతడికి అవసరమైన సాయం అందిస్తామని హామీ ఇచ్చింది.

పోలీసుల అండతో టిడిపిపై దాడులు

- **మాజీ ఎమ్మెల్యే యరపతినేని ఆగ్రహం**

పల్నాడు, ఫిబ్రవరి16(శ్రీచక్ర) :

పల్నాడు జిల్లాలో పోలీసుల అండతోనే వైసీపీ నేతలు టీడీపీ నేతలపై దాడులకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం పోవడం ఖాయమని తెలిసినా మరిన్ని దాడులకు తెగబడుతున్నారనిమండిపడ్డారు. శుక్రవారం నాడు నరసరావుపేట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జంగమహేశ్వరపాడు టీడీపీ నేతలను పరామర్శించారు. ఈ సందర్భంగా యరపతినేని మీడియాతో మాట్లాడుతూ... జంగమహేశ్వరపాడులో తమ కార్యకర్తలపై నిన్న(గురువారం) దారుణమైన మారణకాండ జరిగిందన్నారు. గ్రామంలో టీడీపీ వర్గీయుల ఇళ్లు, పొలాలు బీళ్లుగా మారాయని చెప్పారు. గతంలో కోటయ్య, జల్లయ్య యాదవ్‌లను వైసీపీ నేతలు దారుణంగా హత్య చేశారని మండిపడ్డారు. ఈ దాడిలో 20 మందికి పైగా టీడీపీ కార్యకర్తల కాళ్లు, చేతులు విరగ్గొట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ నేత అనిల్ కుమార్ యాదవ్ ఇక్కడి నుంచి పోటీకి దిగుతున్నా మీరు మారరా అని చెప్పి తమ పార్టీ నేతలను కొట్టారన్నారు. పల్నాడులో అధికార మదంతో తమపై దాడులు చేస్తున్న వైసీపీ నేతలు, వారికి సహకరిస్తున్న పోలీస్ అధికారులను టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వదిలిపెట్టమని హెచ్చరించారు. మాచర్ల, గురజాలలో టీడీపీ వర్గీయులను బతకనివ్వరా అని ప్రశ్నించారు. చావు బతుకుల మధ్య ఉన్న తమ కార్యకర్తల దగ్గరకు నిన్న రాత్రి దుర్గి ఎస్సై కోటయ్య వచ్చి నోటికొచ్చినట్లుగా మాట్లాడారని మండిపడ్డారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ కార్యకర్తలను వేధించిన పోలీసులపై అదే పోలీస్ స్టేషన్‌లో కేసులు పెడతామని వార్నింగ్ ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్లందరిపై ఏసీబీ ద్వారా విచారణ చేయిస్తామని అన్నారు. పల్నాడు జిల్లాలో వైసీపీ మూకలు ఇంతలా చెలరేగిపోవడానికి కారణం పోలీసులేనని యరపతినేని శ్రీనివాసరావు ధ్వజమెత్తారు.

రామకృష్ణ బాబు అవకాశవాది

- **యాదవ సామాజిక వర్గాన్ని తొక్కేసిన వెలగపూడి**
- **ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ**

అమరావతి,ఫిబ్రవరి16(ఆర్ఎన్ఎ):

ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుకు ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఛాలెంజ్ విసిరారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏదో పీకుతాను అంటున్నాడని.. తన వెంట్రుక కూడా పీకలేదని ఆరోపించారు. రామకృష్ణ బాబు అవకాశ వాదని దుయ్యబట్టారు. యాదవ సామాజిక వర్గాన్ని తొక్కేసిన వాడు వెలగపూడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగాని అడ్డంగా నరికి చంపి పారిపోయిన వ్యక్తి వెలగపూడి.. అటువంటి రామకృష్ణ బాబు ఇప్పుడు రంగులు మార్చి జనసేన అధినేత ఫోటో పెట్టుకుని కాపుల ముందుకు వెళుతున్నాడని దుయ్యబట్టారు. తాను చేస్తున్నది నిర్మాణ రంగంలో.. వెలగపూడిలా కల్తీ మద్యం అమ్మి ఎదగలేదని విమర్శించారు. స్థాయి లేని వంశీకృష్ణ లాంటి వాళ్ళ పై స్పందించకూడదనే ఇంత కాలం మాట్లాడలేదన్నారు. తాను ఎవరి మీద వ్యక్తిగత ఆరోపణలు చేసే వ్యక్తిని కాదని పేర్కొన్నారు.వెలగపూడి వంశీ వ్యాఖ్యల పై ఎంవీవీ సత్యనారాయణ సీరియస్ గా స్పందించారు. 2019లో వంశీకి టికెట్ దక్కకపోవడానికి తాను కారణం కాదని తెలిపారు. అప్పుడు పోటీ చేసిన అక్కరమానికి బదులు వంశీనే బెటర్ అభ్యర్థి అని సీఎంకు చెప్పానని అన్నారు. ఈ విషయం తెలీక వంశీ తనపై అనుమానం పెంచుకుని ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ ఉన్నారని ఆరోపించారు. పార్టీ మారిన తర్వాత వంశీ అనేక సార్లు తనపై విమర్శలు చేసిన స్పందించలేదని తెలిపారు. వంశీని రెండు సార్లు ఓడించి మళ్లీ సిగ్గులేకుండా వంశీ ఇంటికి వెళ్ళి ఆయన తిడుతూ ఉంటే వెలగపూడి నవ్వుతూ ఉన్నాడని చెప్పారు. వంగవీటి రంగా హత్య కేసులో ముద్దాయి అయిన వెలగపూడి.. ఆయన్ను ఆరాధించే జనసేన పార్టీ నేత అయిన వంశీ ఇంటికి వెళ్ళి తనపై విమర్శలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

పవన్ కళ్యాణ్ తనపై గతంలో విమర్శలు చేస్తే తిరిగి చేశాను తప్ప.. తాను ఎప్పుడూ అనవసరంగా విమర్శలు చేయనని సత్యనారాయణ తెలిపారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన వంశీ.. విజయసాయి రెడ్డి దయ వల్ల కార్పొరేటర్ అయ్యారని ఎంవీవీ పేర్కొన్నారు. వంశీ కనీసం ఒక్క మనిషిగా కూడా మాట్లాడలేదు.. వంశీ పై చెక్ బౌన్స్ కేసులు, ఆస్తుల అటాచ్మెంట్స్ ఉన్నాయని తెలిపారు. మేకప్ వేస్తే బాబు మోహన్ కంటే తక్కువ స్థాయి కేరక్టర్ ఆర్టిస్ట్ లా ఉండే వంశీ నన్ను తంతాడట అని మండిపడ్డారు. కుక్క కంటే దారుణమైన పంది జాతికి చెందిన వాడు వంశీ అని దుయ్యబట్టారు. రంగాను వెలగపూడి ఎలా చంపాడో బయట పెడతానని అన్నారు. తానేదో భూ అక్రమాలకు పాల్పడ్డట్లు ఆరోపణలు చేస్తున్నారని.. వాళ్ళ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నన్నేదో చేస్తానన్నట్టు చెప్తున్నారని ఎంవీవీ తెలిపారు. నా వెంటుక పీక్కోమని వెలగపూడికి చెప్తున్నా.. నా అక్రమాలపై ఆధారాలు ఉంటే తీసుకురండని సత్యనారాయణ అన్నారు.

వరకట్న వేధింపులకు వివాహిత బలి

హైదరాబాద్, ఫిబ్రవరి16(శ్రీచక్ర) :

కాలం మారుతున్నా.. వరకట్నం కోసం వేధించేవారు మాత్రం అస్సలు మారడం లేదు. రోజుకో ఎక్కడో చోట వరకట్న వేధింపులకు ఆడబిడ్డల ప్రాణాలు బలైపోతున్నాయి. ఎన్ని చట్టాలు వచ్చినా.. ఎంత అవగాహన తీసుకొచ్చినా ధనదాహంతో అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారు.వరకట్న వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపుతోంది. హైదరాబాద్?లోని గాజులరామారంకి చెందిన అభిలాష్, అమరావతి దంపతులకు 2019లో వివాహం జరిగింది. వివాహ సమయంలో రూ.4 కోట్లు కట్నం ఇచ్చి పెళ్లి చేశారు. అర కేజీ బంగారం, 2 కేజీల వెండి వస్తువులు, రూ. 10 లక్షల నగదు, హయత్ నగర్‌లో రూ. 3 కోట్ల విలువ చేసే ఫ్లాటు కట్నం కింద ఇచ్చారు.ఈ కట్నం సరిపోలేదని అత్తింటి వారు అమరావతిని వేధించారు. దీంతో అత్తింటి వేధింపులు తట్టుకోలేక అమరావతి సూసైడ్ లెటర్ రాసి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తన చావుకు భర్త, అత్తమామలే కారణమని రాసి ఆత్మహత్య చేసుకుంది. అయితే వివాహిత రాసిన సూసైడ్ నోట్ కంటతడి పెట్టిస్తోంది. తన పిల్లలను అనాథ ఆశ్రమంలో చేర్పించాలని కోరింది. ఈ ఘటనతో గాజులరామారంలో విషాదచాయలు అలుముకున్నాయి. అమరావతి సోదరుడి ఫిర్యాదు మేరకు అభిలాష్‌తో పాటు అతడి తల్లిదండ్రులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

హైదరాబాద్‌లో కొత్త జాతి కుక్కలు కనిపిస్తున్నాయి

- **అవి ప్రజలపై దాడి చేస్తున్నాయన్నారు**
- **నగరంలో వీధికుక్కల దాడి వల్ల చిన్నారులు చనిపోతున్నారు**
- **ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి**
- **అసెంబ్లీలో స్పందించిన అక్బరుద్దీన్ ఒవైసీ**

హైదరాబాద్, ఫిబ్రవరి16(శ్రీచక్ర) :

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో హైదరాబాద్‌లో వీధికుక్కల దాడి అంశాన్ని లేవనెత్తారు ఏఐఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ. ఆయన ప్రసంగిస్తూ, "హైదరాబాద్‌లో కొత్త జాతి కుక్కలు కనిపిస్తున్నాయి. అవి ప్రజలపై దాడి చేస్తున్నాయన్నారు." నగరంలో వీధికుక్కల దాడి వల్ల చిన్నారులు చనిపోతున్నారని, వాటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఒవైసీ కోరారు. నగరంలోని పలు ఘటనల తర్వాత అక్బరుద్దీన్ ఒవైసీ ఈ ప్రకటన చేయడం మరోసారి చర్చనీయాంశమైంది. తాజాగా శంషాబాద్‌లో ఏడాదిన్నర చిన్నారిని వీధికుక్కలు కొరికి చంపాయన్నారు. గత నెలలో, మణికొండ శ్రీనివాసనగర్ కాలనీలో మరో సంఘటన జరిగిందని గుర్తు చేశారు. తన తల్లితో కలిసి కిరాణా షాపుకు వెళ్లిన ఒక పిల్లవాడిని వీధికుక్కలు గాయపరచాయన్నారు. డిసెంబరులో, దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన ప్రత్యేక సంఘటనలో ఒక బాలుడు వీధికుక్క దాడితో తీవ్రంగా గాయపడ్డాడని వివరించారు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వీధికుక్కల దాడి నేపథ్యంలో అక్బరుద్దీన్ ఒవైసీ తెలంగాణ అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తారు. ప్రభుత్వం హైదరాబాద్‌లో వీధికుక్కల దాడులను తక్షణమే నిరోధించాలన్నారు. నగరంలో పలుమార్లు వీధికుక్కల దాడులు జరుగుతున్నా సమస్య పరిష్కారానికి పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో వీధికుక్కల సంఖ్య పెరుగుతూ.. నివాసితులకు ముప్పు కలిగిస్తోందని వివరించారు. వేసవి కాలం సమీపిస్తున్నందున, పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా కుక్కలు మరింత రెచ్చిపోయే అవకాశం ఉందని, ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ముందుగానే నివారించడానికి సంబంధిత అధికారులు శరవేగంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

కవిత లిక్కర్ స్కామ్ కేసు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి16(శ్రీచక్ర) :

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వేసిన పిటిషన్ పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఫిబ్రవరి 28న విచారణ చేపట్టనున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. నళిని చిదంబరం, అభిషేక్ బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్లతో కాకుండా కవిత పిటిషన్ ప్రత్యేకంగా విచారిస్తామని తెలిపింది. లిక్కర్ కేసులో ఈడీ ఇచ్చిన నోటీసులను కవిత గతేడాది సుప్రీంకోర్టులో సవాలు చేశారు. తనపై ఈడీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశించాలని సుప్రీం కోర్టును కోరారు. ఈ పిటిషన్ ను పరిశీలించిన జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ల బెంచ్ ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. అయితే.. సుప్రీంకోర్టులో మహిళల ఈడీ విచారణ కేసు విచారణ పెండింగ్ లో ఉండటంతో లిక్కర్ కేసులో ఈడీ నోటీసులకు కవిత గైర్హాజరవుతున్నారు. కాగా.. ఢిల్లీ మద్యం కేసులో భాగంగా గతేడాది మార్చిలో కవితను ఈడీ అధికారులు మూడు రోజుల పాటు సుదీర్ఘంగా విచారించారు. ఈ క్రమంలో ఈడీ కార్యాలయం వద్ద కాకుండా మహిళ కాబట్టి తనను ఇంటి వద్దే విచారించాలని కోరుతూ కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విషయం కోర్టు పరిధిలో ఉన్నందున తాను విచారణకు హాజరు కాలేనని కవిత ఈడీ అధికారులకు సమాచారం ఇచ్చారు. విచారణకు హాజరు కాలేనన్న కవిత సమాధానంపై ఈడీ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

కొమురవెల్లి రైల్వే స్టేషన్‌కు కిషన్ రెడ్డి శంకుస్థాపన

- **మల్లన్నను దర్శించుకునే భక్తులకు మంచి సౌకర్యం**
- **వెల్లడించిన కేంద్రమంత్రి**

హైదరాబాద్,ఫిబ్రవరి16(శ్రీచక్ర) :

తెలంగాణలో కొత్త రైల్వే స్టేషన్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి భూమి పూజ చేశారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి ఆలయానికి సమీపంలో కొత్తపల్లి-మనోహరాబాద్ కొత్త రైల్వే మార్గంలో నూతన రైల్వే స్టేషన్‌కు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు, జనగామ జిల్లా బీజేపీ అధ్యక్షుడు దశమంత్ రెడ్డి పాల్గొన్నారు. కొమురవెల్లి ఆలయానికి లక్షల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. దీంతో ఇక్కడ రైల్వే స్టేషన్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీలు కిషన్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బండి సంజయ్‌తో పాటు గవర్నర్ తమిళిసైకు భక్తులు వినతిపత్రాలు అందించారు. దీనిని ఎంపీలందరూ రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆలయానికి మూడు కిలోమీటర్ల దూరంలో కొత్త రైల్వే స్టేషన్‌ను రైల్వేశాఖ మంజూరు చేసింది. దీంతో ఇవాళ కొత్త రైల్వే స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ జరిగింది. కొమురవెల్లి స్వామివారి దర్శనానికి ప్రతీ ఏడాది 25 లక్షల మంది భక్తులు వస్తుంటారు. నాలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. వీరిలో ఎక్కువమంది సామాన్య ప్రజలే ఉంటారు. రైల్వే సదుపాయం అందుబాటులో లేకపోవడంతో ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వెహికల్స్‌లలో ఇక్కడికి చేరుకుంటారు. బస్సు ద్వారా చేరుకోవాలంటే రెండు, మూడు బస్సులు మారాల్సి ఉంటుంది. బస్సుల్లో రావాలన్నా, తిరిగి వెళ్లాలన్నా ఆలయం నుంచి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజీవ్ రహదారిపై గంటల కొద్ది వేచి ఉండాల్సి వస్తుంది. ఇక ప్రైవేట్ వెహికల్స్‌లో రావాలంటే ఖర్చు అధికమవుతుంది. రైలు ప్రయాణం అందుబాటులోకి వస్తే ప్రయాణ భారం తగ్గనుంది. కొత్త రైల్వే స్టేషన్ ఏర్పాటుతో లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. కొత్త రైల్వే స్టేషన్ మంజూరు, భూమిపూజతో స్థానికులు, భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. రైల్వే స్టేషన్ త్వరతగతిన అందుబాటులోకి తీసుకొస్తే భక్తులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆలయ నిర్వాహకులు కూడా చెబుతున్నారు. భూమి పూజ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో రైల్వే స్టేషన్లు తక్కువగా ఉన్నాయని, కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో మెదక్, సిద్దిపేట రైల్వే లైన్ ఇచ్చిందన్నారు. 2014 రైల్వే బ్జడెట్‌లో తెలంగాణకు రూ.250 కోట్లు కేటాయిస్తే.. ఇప్పుడు రూ.6 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వంలోనే రైల్వే రంగంలో వేగంగా అభివృద్ధి జరుగుతుందని, యూపీఏ ప్రభుత్వంలో రాష్ట్రానికి ఒక్క రైల్వే లైన్ కూడా రాలేదని ఆరోపించారు. యూపీఏ హయాంలో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ఆరోపించారు. రీజనల్ రింగ్ రోడ్డు కోసం కేంద్ర ప్రభుత్వం రూ.26 వేల కోట్లు కేటాయించబోతుందని, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ భూసేకరణ చేస్తే వెంటనే పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. గత ప్రభుత్వం భూసేకరణ చేపట్టకుండా నిర్లక్ష్యం చేసిందని, కొత్త ప్రభుత్వమైన చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కోరారు.

పేద ప్రజలను అన్యాయం చేయాలని చూస్తే సహించం

- **టీడీపీపై మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు**

అమరావతి, ఫిబ్రవరి16(శ్రీచక్ర) :

టీడీపీపై మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగనన్న హౌసింగ్ కాలనీ కోసం గతంలో చూసిన భూములు టీడీపీ కోర్టు కేసులు వేయటం వల్ల ఆగిపోయాయని ఆరోపించారు. పేద ప్రజలకు పట్టాలు ఇవ్వకూడదనే దురుద్దేశ్యంతో టీడీపీ నేతలు కావాలనే మళ్లీ మళ్లీ కోర్టుకు వేయించారని దుయ్యబట్టారు. సీఎం జగన్ ఆదేశాల ప్రకారం ఒంగోలులో భూములు తీసుకున్నామని.. ఒంగోలులో పట్టాలు ఇవ్వకుంటే పోటీ కూడా చేయనని చెప్పానని బాలినేని తెలిపారు.సీఎం జగన్ రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు నగదు విడుదల చేశారని బాలినేని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు మళ్లీ పట్టాల పంపిణీ ఆపాలని మరోసారి కోర్టులో పిల్ వేశారని అన్నారు. అర్హులైన పేదలకు అధికారులే పారదర్శకంగా ఎంపిక చేశారు.. భూముల ఎంపికలో కూడా అధికారులే కీలక పాత్ర పోషించారని తెలిపారు. మరోవైపు.. అర్హులైన టీడీపీ వాళ్లకు కూడా పట్టాలు ఇస్తామని బాలినేని చెప్పారు. పట్టాలు ఇవ్వకూడదనే ఉద్దేశ్యంతో ఇలాంటి పనులు చేస్తే ప్రజలు కూడా చీదరించుకుంటారని ఆరోపించారు. భూముల కొనుగోలులో తనకు ఎకరాకు 8 లక్షలు ఇచ్చారని ఆరోపిస్తున్నారని మండిపడ్డారు.తన మీద ఆరోపణలు రుజువు చేస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని బాలినేని శ్రీనివాస్ తెలిపారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా.. చెప్పిన మాట ప్రకారం పట్టాలు ఇస్తామన్నారు. మీకు అంత ఇబ్బందిగా ఉంటే చెప్పండి.. నేను రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. పేద ప్రజలను అన్యాయం చేయాలని చూస్తే సహించం.. ఇలాంటి పనులు చేయటానికి సిగ్గుండాలని చెప్పారు. ఇంటా, బయటా ఇలాంటి వారి వల్ల ఇబ్బందులు పడుతున్నామని బాలినేని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లోకి అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి16(శ్రీచక్ర) :

తెలంగాణలో బీఆర్ఎస్ కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. కీలక నేతల ఒక్కొక్కరూ పార్టీని వీడుతున్నారు. కాంగ్రెస్ కండువాలు కప్పుకుంటున్నారు. తాజాగా కీలక నేత గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధమయ్యారు. టాలీవుడ్ హీరో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి కారు దిగేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ చేరుతున్నానని ఆయన అధికారికంగా ప్రకటించారు.తాను తెలంగాణ వాదినని చంద్రశేఖర్ రెడ్డి చెప్పుకొచ్చారు. తనకు బీఆర్ఎస్ అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తన సొంతగూటికి చేరతానని తెలిపారు. గతంలో యూత్ కాంగ్రెస్ పనిచేసిన విషయాన్ని చంద్రశేఖర్ రెడ్డి ప్రస్తావించారు. కాంగ్రెస్ లో చేరిన తర్వాత పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.

దెబ్బతిన్న వాటర్ మిలన్ పంటను పరిశీలించిన శాస్త్రవేత్త

పెద్దకడబూరు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

పెద్దకడబూరు గ్రామానికి చెందిన రైతులు దాసరి శ్రీనివాసులు, క్రాంతికుమార్ పొలాల్లో గత కొన్ని రోజుల క్రితం దెబ్బతిన్న వాటర్ మిలన్ పంటను శుక్రవారం ఉద్యాన వన పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఠాగూర్ నాయక్, జిల్లా అధికారి రామాంజనేయులు పరిశీలించారు. శాస్త్రవేత్త డాక్టర్ ఠాగూర్ నాయక్ రైతుల దగ్గర సాగు వివరాలను, యాజమాన్య పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన మొల క, పూత మరియు కాయ సమస్యల గురించి ఏవైనా అనుమానాలు తలెత్తినట్లైతే పంట కాలం మధ్య దశలోపే అధికారులకు తెలపాలన్నారు. అప్పుడు సమస్యకు గల కార ణాలను అన్వేషించడం సులభతరం అవుతుందని తెలిపారు. పంట నష్టం గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు పూర్తి విశ్లేషణ అనంతరం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పి ంచటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బాలవర్ధి రాజు, మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్, ఉద్యాన శాఖ అధికారి హరీంద్ర, వ్యవసాయ సహాయకులు ఇందు, శ్వేత, రైతులు శ్రీనివాసులు, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు ప్రజలకు మంచి భవిష్యత్తు అందిస్తా

- **నగరంలోని చాణిక్యపురి కాలనీలో టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమం**

కర్నూలు, ఫిబ్రవరి 16(శ్రీచక్ర):

కర్నూలు నగర ప్రజలకు మంచి భవిష్యత్తు అందించాలన్నదే తన కల అని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఏ.క్యాంపు చాణిక్యపురి కాలనీలో టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలిసి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనకబడిపోయిందని.. తమ ప్రభుత్వం వస్తే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి ఉంటుందని తెలిపారు. కర్నూల్లో తనను గెలిపిస్తే నగర రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. తాను గెలవడం వల్ల అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తానన్నారు. నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల ఆదాయం పెంచుతానని హామీ ఇచ్చారు. పారిశ్రామికవేత్తగా తనకున్న అనుభవంతో కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు. కర్నూల్లో నిరుద్యోగం పెరిగిపోయిన నేపథ్యంలో తరచూ జాబ్‌మేళాలు నిర్వహిస్తానని చెప్పారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో వల్ల ప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి కంపెనీలు తరలివస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కైపా పద్మలతా రెడ్డి, బాబ్జి, చంద్ర మోహన్, వినోద్ చౌదరి, శేఖర్, విజయ్ కుమార్, జవహర్ బాబు, ప్రమోద్, రామకృష్ణ, మల్లికార్జున గౌడ్, ఆనంద్, ఎద్దుపెంట అంజి, నాగన్న, ఆనంద్, షాబానా, మని గౌడ్, మద్దయ్య, అబ్రహం, అనిల్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పేరుకు సామాజిక న్యాయం - పెత్తనమంతా అగ్రవర్ణాలదే

పెద్దకడబూరు, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) :

రాజకీయ పార్టీలు ప్రకటించే సామాజిక న్యాయం పేరుతో మాత్రమేనని పెత్తన మంతా అగ్రవర్ణాలదేనని ఎస్సీ సెల్ మాజీ కార్యదర్శి నల్లమల విజయ్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దకడబూరులో ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సామాజిక న్యాయం పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎమ్మెల్యే, ఎంపీ సీట్లను కేటాయించడంపై రెడ్ల సామాజిక వర్గం నేత నరవ రమాకాంతరెడ్డి చేసిన ప్రకటనపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలలో పేరుకు మాత్రమే ఎమ్మెల్యేలుగా కొనసాగుతారని పెత్తనం మొత్తం పెత్తందారులదేనని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ గల నియోజకవర్గాలలో ఇంచార్జీలుగా పెత్తందారులనే రాజకీయ పార్టీలు నియమిస్తూ సామాన్యుల హక్కులను హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో సర్పంచ్ నుండి ఎమ్మెల్యే, ఎంపీ వరకు ఎస్సీ, ఎస్టీల స్థానంలో పెత్తందారులే అధికారం చెలాయిస్తున్నారని, కాదంటే అలాంటి వారికి రాజకీయ ఉనికే లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ స్థానాల్లో ఎన్నికైన ఎస్సీ, ఎస్టీలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే అధికారం ఉన్నప్పుడే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయం నెరవేరినట్లు అని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం పేరుతో సీట్లు కేటాయించడం కాదని, గెలిచిన సామాన్యులకు అధికారాలు ఇవ్వాలని రాజకీయ పార్టీల అధినేతలను డిమాండ్ చేశారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి

- **ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలు చేయాలి**
- **కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ లాంటివి జరగకూడదు**
- **జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు**

కర్నూలు, ఫిబ్రవరి 16(శ్రీచక్ర) :

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా, ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ మార్చి నెల 18 నుండి 30వ తేదీ వరకు జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు, మార్చి 18 నుండి 27 వరకు జరిగే పదవ తరగతి, ఇంటర్మీడియేట్ ఓపెన్ పరీక్షలకు, మార్చి 30 నుండి ఏప్రిల్ 3 వ తేది వరకు జరిగే ఇంటర్మీడియేట్ ఓపెన్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, పరీక్షల నిర్వహణలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగరాదని పరీక్షల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్స్ దగర ఆర్మ్డ్ గార్డ్స్ ని ఏర్పాటు చేయాలని, పేపర్ డిస్ట్రిబ్యూషన్ కి ఎస్కార్ట్ తో వెళ్లాలని, పరీక్ష కేంద్రాల పరిధిలో ఉన్న జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాల్సిందిగా పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సౌకర్యం ఉండాలని, పరీక్షా కేంద్రంలో త్రాగు నీటి వసతి కల్పించాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సరైన సమయానికి చేరుకునేందుకు అవసరమైన బస్సు సదుపాయాలు కల్పించాలని, రవాణా విషయంలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల దగ్గర పారా మెడికల్ స్టాఫ్ తో పాటు, ఓఆర్ఎస్, మెడికల్ కిట్లు ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. 10వ తరగతి పరీక్షలలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్, మాస్ కాపీయింగ్ జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు సంబంధించి పరీక్షల నిర్వహణకు 162 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 37,801 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. ఇందుకోసం 162 పరీక్ష కేంద్రాలలో 162 చీఫ్ సూపరింటెండెంట్లు, 162 డిపార్ట్మెంట్ ఆఫీసర్ లను నియమించడం జరిగిందన్నారు. పరీక్షల పర్యవేక్షణకు 7 ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మకంగా ఉన్న పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా మార్చి 18 నుండి 27 వరకు జరిగే పదవ తరగతి ఓపెన్ పరీక్షల నిర్వహణకు 12 సెంటర్లు , ఇంటర్మీడియేట్ ఓపెన్ పరీక్షల నిర్వహణకు 9 సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. సమీక్షలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్త దేవుడండీ..!



కుక్కునూరు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

ఏలూరు జిల్లా కుక్కునూరు అడువుల్లో సహజ సిద్ధ ఆలయం ఏర్పడింది. అడువుల్లోని రాళ్ళల్లో సహజసిద్ధంగా ఏర్పడిన ఓ గుహ అచ్చు దేవాలయం పోలి ఉండటం, ఎక్కడి నుంచి వస్తుందో తెలియని జలపాతం ఆ గుహ మీదుగా పొంగి పొర్లుతుండటంతో ఈ ప్రాంతం ఎంతో ఆకర్షణీయంగా కనబడుతుంది. కుక్కునూరు మండల కేంద్రానికి దాదాపు 10 కిలోమీటర్ల దూరంలో దట్టమైన అటవి ప్రాంతంలో ఈ గుహ ఉంది.

గుబ్బల మంగమ్మలాగా :

ఈ గుహ కుక్కునూరు అటవీ రేంజిలో ఉన్న సుప్రసిద్ధ గుబ్బలమంగమ్మ ఆలయాన్ని పోలి ఉండటం గమనార్హం. మరో ప్రత్యేకత ఏమిటంటే పైనుంచి పడుతున్న నీటి ధారను దాటి లోపలి నుంచి గుహలోకి చూస్తే.. కాంతివంతమైన విగ్రహాల్ని పోలి రాతిపొరలు కన్పిస్తున్నాయి. చీకటిగా ఉన్న గుహలో కాంతివంతంగా వెలుగుతుండటంతో అదో దేవతా విగ్రహంగా ఇక్కడి ప్రజలు భావిస్తున్నారు.

ఆకర్షణీయంగా :

ఓ వైపు కొండలు మరోవైపు గుట్టలు, వాటి నడుమ ఓ ఎత్తైన ప్రాంతంలో గల ఈ గుహ, దాని నుంచి జాలువారే ధారతో చుడుముచ్చట గొలుపుతోంది. ఆకర్షణీయమైన విశేషం ఏమిటంటే సహజ సిద్ధమైన గుహపై పడుతున్న నీ టిధార ఎక్కడి నుంచి వస్తుందో కనిపించకపోవడం. గుహ పైకెక్కి చూసినా ఆ నీటిజాడ కనిపించడం లేదు. కాగా వేసవిలో అధిక సంఖ్యలో భక్తులు ఈ దేవాలయానికి తరలివస్తారు.

గ్రామీణ భారత్ బంద్ విజయవంతం

పెద్దకడబూరు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

ALL INDIA TRADE UNION CONGRESS
AITUC

పెద్దకడబూరులో శుక్రవారం వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన గ్రామీణ భారత్ బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా గ్రామంలో తిరుగుతూ హెూటళ్ళు, దుకాణాలు స్వచ్ఛందంగా మూయించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ, జిల్లా కార్య వర్గ సభ్యులు పరమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తి అయినా రైతాంగ, కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. దేశంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి పడిపోయిందని ఆరోపించారు. ఆకలి బాధలలో భారతదేశం ప్రపంచంలో 111వ స్థానంలో ఉందన్నారు. మోడీ విధానాల వల్ల మధ్య తరగతి జీవితాలు అతుకుల బతుకులాగా మారాయన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం కార్మిక రైతాంగ విధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా గ్రామీణ భారత్ బంద్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాఫర్ పటేల్, కుమ్మరి చంద్ర, వీరేష్ రైతు సంఘం నాయకులు హనుమంతు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన

పెద్దకడబూరు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షనర్లకు బకాయిలు చెల్లించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దకడబూరు మండల పరిధిలోని కంబలదిన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఏపీ ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెన్షనర్ల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమ కార్యాచరణలో భాగంగా భోజన విరామం సమయంలో ఎస్టీయు, ఏపీటిఎఫ్, యుటిఎఫ్, పీఆర్ టీయు, ఆపస్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షనర్లకు 12వ పీఆర్సీ అమలులో ఆలస్యం అవుతున్న కారణంగా 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే సీపీఎస్ రద్దు చేసి, 11వ పీఆర్సీ లోని డీఏ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మహబూబ్ బాషా, శంకరప్ప, నబీసాబ్, ఉసేని, ఈరన్న, కిరణ్, గుంటెప్ప, దామోదర్, రాజేంద్ర, దొరబాబు, విజయ్ కుమార్, మాలతి, సునీత, నాగ జ్యోతి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర

ముఖ్యమంత్రి జగన్ ఒంగోలు పర్యటనకు ఏర్పాట్లు చేస్తున్న జిల్లా యంత్రాంగం

ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

ముఖ్యమంత్రి జగన్ పర్యటనకు ప్రకాశం జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 20న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన దృష్ట్యా భద్రతా ఏర్పాట్లు ప్రకాశం జిల్లా కలెక్టర్, ఎస్పీ పాల్గొని పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకాశం జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి అన్నారు. పేదలకు ఒంగోలు నగరంలోని ఎన్ అగ్రహారం వెంగముక్కలపాలెం గ్రామాల్లో జగనన్న టౌన్ షిప్ లలో ఇళ్ల పట్టాల పంపిణీకి ఈ నెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఒంగోలు రానున్ననేపథ్యంలో అగ్రహారం గ్రామ పరిసర ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లను, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలను, సభ వేదిక ప్రాంతాన్ని మరియు పలు ప్రాంతములను జిల్లా కలెక్టర్ ఏ.యస్.దినేష్ కుమార్ జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఒంగోలు యంఎల్ ఏ బాలినేని శ్రీనివాస రెడ్డి ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సభ వేదిక,హెలిప్యాడ్ ప్రదేశం, పార్కింగ్ ప్రాంతాలు, సీఎం కాన్వాయ్ రూట్ మరియు చుట్టు ఉన్న ప్రాంతములను పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై వివిధ శాఖల అధికారులకు పలు సూచనలు తెలియజేసారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఎఎస్పీ (క్రైమ్)యస్.వి. శ్రీధర్ రావు, ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ యం.కిషోర్ బాబు, డి ఎస్ బి డీఎస్పీ ఎ.రామచంద్ర, ట్రాఫిక్ డిఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు, ఆర్ఐలు మరియు తదితరులు ఉన్నారు

సూర్య నమస్కార సాధనతో ఆరోగ్య లబ్ధి

- యోగాచార్య గంధవల్ల బాలసుబ్రమణ్యం
- సరస్వతి కళాశాలలో 800 మంది విద్యార్థినులచే సామూహిక సూర్యారాధన

ఒంగోలు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

ఆరోగ్యం భాస్కరాధీచ్ఛేత్ అని సూర్యశతకం లో తెలియచేసినట్లు ప్రతి రోజు 15 నిముషాలు కేటాయించుకుని సూర్యనమస్కారాల సాధన చేస్తుంటే ఆసన, ప్రాణాయామ, ధ్యాన సాధన తో వచ్చే అన్ని ఫలితాలు పొంది సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందే అవకాశం ఉందని బాలుజి యోగాచార్య విద్యార్థులకు సశాస్త్రీయంగా వివరించారు. రథసప్తమి పర్వదినం సందర్భముగా ఒంగోలులో శ్రీ సరస్వతికాలేజెస్ సౌజన్యంతో పతంజలి యోగపీఠ్ ఆధ్వర్యంలో చేరుకొమ్ముపాలెం కళాశాల ప్రాంగణంలో 800 మంది బాలికలతో సూర్యారాధన కార్యక్రమం నిర్వహించారు. పతంజలి యోగపీఠ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ బాలుజి యోగాచార్య విద్యార్థినులచే సూర్యనమస్కార సాధన చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి దినం సూర్యారాధన చేయడంతో శరీరం అంతర్గతంగా ఎన్నో విధాలుగా ఉత్తేజం చెందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి అధ్యక్ష్య కార్యదర్శులు బోయపాటి రవి, వలివేటి సుధీర్, యోగ శిక్షకులు దేసు వెంకయ్య, ఏం రామారావు, కిలారి రవి, జి ఇంద్రజ్యోతి, టి శ్రీనివాస్, పూర్ణ, హరికృష్ణ మరియు సరస్వతి కాలెజి డైరెక్టర్ శంకర్ రెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు ఇంటి వద్దనే కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు

సింగరాయకొండ, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

శుక్ర వారం నాడు రాబోయే ఎన్నికల దృష్టిలో పెట్టుకుని అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చేయడానికి సింగరాయకొండ సిఐ డి రంగనాథ్ టంగుటూరు ఎస్సై నాగేశ్వరావు టంగుటూరు గ్రామంలో ఉన్న రౌడీ షీటర్ల ఇళ్లకు వెళ్లి వారికి ఇంటి వద్దనే రాబోవు ఎన్నికల్లో ఎటువంటి ఆ వాంఛనీత కార్యక్రమాలకి పాల్పడకుండా జరగకుండా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఎలక్షన్ల సమయంలో వారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనకు పాల్పడరాదని అలా పాల్పడిన యెడల వారిపై కఠినమైన చర్యలు తీసుకొన బడుననీ వారికి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమం లో టంగుటూరు సింగరాయకొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో రోడ్డెక్కి ధర్నా చేసిన అధికార వైసీపీ నాయకులు

- న్యాయం చేయకుంటే ఎన్నికలలో పనిచేయం అంటున్న వైసీపీ నాయకులు

ఎర్రగొండపాలెం, ఫిబ్రవరి16 (శ్రీచక్ర) :

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో వైసీపీ నేతలు రోడ్డెక్కి ధర్నా చేశారు. న్యాయం చేయకుంటే ఎన్నికలలో పనిచేయం అంటూ వాపోయారు. త్రాగునీరు తోలిన ట్యాంకర్ల బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలంటూ వైసిపి నాయకులు, సర్పంచ్ లు ధర్నా నిర్వహించారు. అటుగా వచ్చిన వైసిపి ఇంచార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ ను బిల్లుల విషయంలో గట్టిగా అడిగారు ప్రభుత్వం యర్రగొండపాలెం నియోజకవర్గం లోని గ్రామాల్లో తోలిన 29 కోట్ల రూపాయల నీటి బిల్లులు నిలిపివేయడంతో తమ పరిస్థితి దయనీయంగా మారిందని వారంతా వాపోయారు. అదేవిధంగా 3 సంవత్సరాలుగా ఆపిన బిల్లులను చెల్లించకుంటే ఎన్నికలలో పార్టీకి పని చేయలేమని తెగేసి వైసిపి నాయకులు చెప్పారు .తామంత ఏజెంట్లు గా కూర్చుని ఎలక్షన్ లు జరిపే వారిమని అటువంటి మాకు బిల్లులు ఆపటం అన్యాయం అన్నారు. రాబోయే ఎన్నికల బూతుల్లో ఓట్లు తగ్గితే మా బాధ్యత కాదని తెలపడంతో, ఇంచార్జ్ చంద్రశేఖర్ వారందరికీ సర్ది చెప్పి బిల్లులు విషయంలో ఉన్నతాధికారులతో ఇప్పటికే మాట్లాడానని త్వరలో బిల్లుల సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. వైసిపి నాయకులు ప్రధాన సెంటర్ లో ధర్నా చెయ్యడంతో కొంతసేపు ట్రాఫిక్ ఆగిపోయి ప్రయాణికులు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడ్డారు.

టీడీపీ రా కదలిరా సభను జయప్రదం చేయండి

చీరాల, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

ఇంకొల్లులో ఫిబ్రవరి 17 న నిర్వహించనున్న రా.. కదలిరా' సభ భారీ ఎత్తున టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనలని బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి మాజీ జెడ్పిటీసీ గుద్దంటి చంద్రమౌళి అన్నారు. శుక్రవారం ఈపురుపాలెం పురుగుల పేటలో టీడీపీ రా కదలిరా సభకు సన్నాహక కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి మాట్లాడుతూ బీసీలను చట్టసభలకు పంపిన ఘనత టిడిపి కే చెందుతుందన్నారు. అణచివేత పెరిగినప్పుడు ప్రతి పౌరుడు పోరాడాల్సిందేనని ప్రజల కోసం పోరాడుతున్న చంద్రబాబు సభలో పాల్గొని ఆయన పోరాటానికి మద్దతు తెలపాలన్నారు. ప్రజా సంక్షేమమే చంద్రబాబు ద్యేయమని రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని రాబోయే ఎన్నికలలో చంద్రబాబు కు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇపురుపాలెం టీడీపీ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు,అందే ఉమామహేశ్వరరావు ,అవ్వారు సాంబయ్య, సేలం దేవరాజు,నందం లావణ్య,సయ్యద్ ముతహర్,విన్నకోట జగదీష్, కొప్పు రంగరావు, సాధు లక్ష్మయ్య, గుర్రం తిరుమలేశ్వరారావు, ఆకురాతి ఏడుకొండలు, సురగాని బాల చంద్ర, గుండపు సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మన తెలుగు జాతి కీర్తి పతాక స్ఫూర్తి శ్రీకృష్ణదేవరాయలు

ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

దేశభాషలందు తెలుగు లెస్స అని ఎలుగెత్తి చాటిన మహా తేజో విరాజం శ్రీకృష్ణదేవరాయల స్ఫూర్తితో మనమందరం తెలుగు భాషాభివృద్ధికి పునరుంకితం కావాలని సాహితీ లోకం పిలుపునిచ్చింది. శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం తెలుగు వల్లభుని జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ 500 ఏళ్ల నాడే తెలుగు భాషకు, తెలుగు జాతికి, తెలుగు నేలకు విశిష్టత ఖ్యాతిని కల్పించిన తెలుగు జాతి కీర్తి పతాక రాయలవారిని స్మరించుకోవలసిన బాధ్యత యావత్ తెలుగు జాతిపై ఉందన్నారు. సంగీతం, సాహిత్యం చిత్ర లేఖనం, నాట్యం, శిల్పం వంటి లలిత కళలకు కృష్ణ రాయల పరిపాలనాయుగం స్వర్ణ యుగం లాంటిది అన్నారు. తెలుగు భాషకు పూర్వ వైభవాన్ని చేకూర్చడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళిగా పేర్కొన్నారు. నాగభైరవ కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ తాను చేసిన యుద్ధంలోనూ ఓటమి ఎరుగని చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలని యుద్ధ విరామ సమయాల్లో కవి సమ్మేళనాలు సాహితీ గోష్ఠులు సాహితీ సమరాంగణ సార్వభౌముడు కృష్ణ రాయల వైభవాన్ని ప్రస్తుత తరానికి చాటి చెప్పాల్సిన ఆవశ్యకత మనపై ఉందన్నారు.. నవ్యాంధ్ర రాష్ట్ర రచయితల సంఘం గౌరవ అధ్యక్షురాలు టి.అరుణ మాట్లాడుతూ సంస్కృతాంధ్ర కన్నడ భాషలలో తిరుగు లేని భాషా పఠిమ ఉన్న కవి చక్రవర్తి కృష్ణదేవరాయలని ప్రకృతి వర్ణనలకు, గ్రామీణ వాతావరణానికి ఆయన రచించిన “ఆముక్తమాల్యద” అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయల విగ్రహ ప్రతిష్ఠాపకులు లలిత కళ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు, కళా మిత్రమండలి జాతీయ లోగిలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి జ్యోతిర్మయి బీరం అరుణ, శ్రీ నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మిడసల మల్లికార్జునరావు,యు.వి.రత్నం, బొమ్మరాజు మారుతీ భాస్కర శర్మ, అనుముల మహేంద్ర కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం,ధర్మం కోసం, గోమాత రక్షణ కోసం యువత బజరంగ్ దళ్‌లో చేరాలి

పామూరు, ఫిబ్రవరి16 (శ్రీచక్ర) :

రథసప్తమి సందర్భంగా పామూరులోని శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవస్థానంలో జరిగిన బజరంగ్ దళ్ నూతన కమిటీ నియామకం కి రాష్ట్ర కన్వీనర్ టి ప్రతాప్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. సేవ సురక్ష సంస్కార్ ఆశయాలతో ప్రారంభించిన బజరంగ్ దళ్ సేవలు గ్రామ గ్రామాన ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర గోరక్ష బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర నాయకులు పిచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఉమ్మడి ఒంగోలు జిల్లాలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ బలోపేతం కొరకు కార్యకర్తలు సమయం వెచ్చించి పనిచేయాలన్నారు. అనంతరం పామూరు మండల బజరంగ్ దళ్ కమిటీ నిర్ణయించడం జరిగింది. నరేష్ మాట్లాడుతూ హిందూ ధర్మ సంరక్షణకై నేడు లక్షలాది మంది యువకులు సమర్పితా భావంతో ముందుకు వస్తున్నారు వారికి తగిన సహకారం అందించడానికి హిందూ సమాజంలోని ప్రతి ఒక్కరూ తను మన ధనాలతో ముందుకు వచ్చి ఉద్యమాలను శక్తివంతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా గ్రామ గ్రామాలలో గ్రామ కమిటీని త్వరలోనే ఎన్నుకుంటామని చెప్పడం జరిగింది. ఈ యొక్క పామూరు మండల బజరంగ్ దళ్ కమిటీ సభ్యులుగా జయచంద్ర, రాగిపాటి అఖిల్, మెంట ఆనంద్, మంచి కంటి హేమంత్, గాయక వాడ వెంకటేశ్వర్లు, పందిటి హరీష్, సుక్రాజ్, మద్దిశెట్టి చంద్ర, పుట్లూరు శివరామిరెడ్డి, మరికూటి శ్రీను, మంజునాథులను ఎన్నుకోవడం జరిగింది.

కీరదోస జ్యూస్‌తో అధిక బరువుకు చెక్..!

ఇప్పటి రోజుల్లో దాదాపు అందరూ ఎదుర్కొంటున్న సమస్య పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు. శరీరంలో పేరుకుపోవడం వలన అనారోగ్య సమస్యలు మొదలవుతాయి.మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నబరువు తగ్గించుకోవాలన్నా మనం తీసుకునే ఆహారంలో మార్పు. ఎంతైనాఅవసరం.బరువు తగ్గించుకోవడం ప్రతి ఒక్కరికి అనివార్యంగా మారింది.చాలా మంది ఈ సమస్యతో బాధపడుతు న్నారు. అనేకమందిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. దీంతో గుండె సంబంధ వ్యాధులు హై బీపీ, డయాబెటిస్ వస్తున్నాయి. అలాంటివారు నిత్యం వ్యాయామం చేయాలి. దాంతోపాటు కింద చెప్పిన విధంగా రోజు తీసుకోవాలి. దీంతో అధిక బరువు బాణపొట్ట సమస్యలు రెండేటి నుంచి విముక్తి లభిస్తుంది. ఈ కీరదోస జ్యూస్ ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. కీర దోసకాయ తీసుకుని ముక్కలుగా కట్ చేయాలి. ఆ ముక్కల్లో ఒక నిమ్మకాయను పూర్తిగా రసం పిండాలి. ఒక టేబుల్ స్పూన్ అల్లం రసం, రెండు టేబుల్ స్పూన్ల అలోవెరా జ్యూస్, ఒక కప్పు నీటిలో ఆ మిశ్రమం వేయాలి. అనంతరం అన్నిటిని మిక్సీ పడితే జ్యూస్ తయారైనట్టే దీన్ని రోజు తాగడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి.

వైసీపీ నుండి 50 కుటుంబాలు టీడీపీలో చేరికలు

- **టీడీపీ సీనియర్ నాయకులు మారంరెడ్డి. శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో**

కోట, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

కోట మండలం తిమ్మనాయుడు పాలెం పంచాయతీ నుండి వైసీపీ కి చెందిన 50 కుటుంబాల వారిని,మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి అధ్యక్షతన నాయకులు మారంరెడ్డి. శ్రీధర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మర్రి.నాగభూషణం అధ్వర్యంలో పార్టీ కండువా కప్పి మాజీ శాసనసభ్యులు, గూడూరు నియోజకవర్గం ఇంచార్జ్ పాశం.సునీల్ కుమార్ పార్టీ లోకి ఆహ్వానించారు.అనంతరంగ్రామం నుండి వార్డు మెంబర్ నాగేల్ల. గురునాధం,నాగేల్ల కోటేశ్వరరావు,తిరుమూరు ప్రతాప్,తిరుమూరు చంద్రయ్య,కంచి చెంచయ్య,మర్రి శ్రీనివాసులు,వాదానాల శ్రీనివాసులు,ఎర్రమతి నాగేశ్వరరావు,నెల్లిపూడి బాలసుబ్రహ్మణ్యం, తిరుములశెట్టి.రమణయ్య, తదితరులను కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించడం జరిగిందని టీడీపీ సీనియర్ నాయకులు మారంరెడ్డి. శ్రీధర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం.కిరణ్ కుమార్,పట్టణ అధ్యక్షులు పులిమి. శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య,కోట మండల నాయకులు పాదర్తి కోటేశ్వర రెడ్డి,టీడీపీ తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్,తిరుపతి బీసీ సెల్ నాయకులు తీగల. సురేష్ బాబు,కందల బాలకృష్ణ యాదవ్, సంసుద్దిన్,నౌషాద్,తిరుమూరు మురళి,అనూక్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయం కోసం తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రవీణ్

- **వైసీపీ కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి**

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

రాజకీయం కోసం తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రవీణ్ అని భూమి రెడ్డి వంశీధర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బొల్లవరంలోని జగనన్న లే అవుట్ లో గురువారం టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి జగనన్న ఇళ్లు నాణ్యత లోపించాయని, 2 సెంట్లు అని చెప్పి ఇవ్వలేదని ఆరోపించారని, కానీ అక్కడ దాదాపు 1300 ఇళ్లు నిర్మిస్తున్నది టిడిపి నాయకులు మునిశేఖర్ రెడ్డి అని, ఆయనను తాము సంప్రదించగా కేవలం ప్రవీణ్ రాజకీయాల కోసమే ఈ విధంగా వ్యవహరించారని తెలిపారని వివరించారు. ఆ సందర్శనకు వెళ్లిన వారంతా కేవలం టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులే అని, లబ్ధిదారులు చాలా తక్కువ సంఖ్యలో వున్నారని ఆరోపించారు. ఇటీవలే ప్రవీణ్ కు టిడిపి టికెట్ లేదని తెలిసిందని, కావున ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని సూచించారు.

చంద్రబాబు వస్తేనే అభివృద్ధి సాధ్యయి టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

చంద్రబాబు వస్తేనే అభివృద్ధి సాధ్యమని టిడిపి ఇంచార్జి డాక్టర్ జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మునిసిపాలిటీ 27వార్డు వసంతపేట రామేశ్వరంలో "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ" పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంచారు. రానున్న ఎన్నికలలో ప్రజలు సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ, 28 వార్డ్ లక్ష్మి దేవి, చంద్రశేఖర్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు జబివుల్లా, మాజీ కౌన్సిలర్ సీతారాం రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, మెరువ కుమార్, 41 వార్డ్ శూలం శివ ప్రసాద్, ప్రొద్దుటూరు రూరల్ మండలం కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ దనిరెడ్డి విశ్వనాథరెడ్డి, కడప పార్లమెంటు అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, వెలవలి పద్మనాభరెడ్డి, మాజీ వెంగలాయపల్లె సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, మెరువా మూర్తి,5 వార్డ్ బొమ్మిరెడ్డి ప్రసాద్ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్, 35 వార్డ్ నాగ సుబ్బరాయుడు, ముదిరెడ్డి రామ్మోహన్ రెడ్డి,14 వార్డ్ మస్తాన్ గోలే, పర్లపాడు చంద్ర, టిఎన్టీయుసి పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, ప్రొద్దుటూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, ఉప్పరపల్లి లక్ష్మయ్య,ప్రొద్దుటూరు పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిట్ట బాలచరణ్ కుమార్,బండారు గురప్ప,8 వార్డ్ మధు, పెన్నా నగర్ మజీద్,చౌటపల్లి శివ నర్సింహులు,33 వార్డ్ ఉస్మాన్ ,టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమ్మ నాన్న లాగా మీకు సేవ చేస్తా : నేదురుమల్లి

బాలాయపల్లి, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

వెంకటగిరి నియోజకవర్గంలో బాలాయపల్లి మండలానికి అమ్మ నాన్న ఏ గుర్తింపు ఇచ్చారో ఆ గుర్తింపు ఇచ్చి. సేవ చేసేందుకు నేను సిద్దంగా ఉండానని తిరుపతి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,వెంకటగిరి నియోజకవర్గ సమన్వ యకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నా రు.గురువారం మండలంలోని జయంపు గ్రామంలో ని మాజీ ఎంపీపీ,వెంకటగిరి మార్కెట్ కమిటీ ఛైర్మన్ సింగంశెట్టి భాస్కర్ రావు,ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి సతీమణి నిపరామర్శించారు.ఈసం దర్భంగా అయన మాజీ ఎంపీపీ భాస్కర్ రావు తో మాట్లాడుతూ కంటి ఆపరేషన్ ఎక్కడ చేయించు కున్నావు.1990 లో నాన (ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధనరెడ్డి)ని లండన్ లో చూపిచామని చెప్పారు.ఎండకు గ్లాసుల వాడు. అని ఆరోగ్య విశేషాలు తెలుసు కున్నారు.అనంతరం ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి సతీమణి ఆరోగ్యవిషయాలు అడిగి తెలుసు కున్నారు.

ఎవరి స్థానం వాళ్ళు ఉంటుంది :-

పనిచేసేవారికి గుర్తింపు ఉంటుంది.బాలాయపల్లి మండలం అభివృద్ధి కోసం శక్తివం చన లేకుండా పనిచేసేందుకు సిద్దంగా ఉన్నానిమని చెప్పారు. పనిచేస్తున్నా వారికి మంచి స్థానంకల్పిస్తామ న్నారు.పల్లేలోని ప్రతి కుటుంబం కలిసేందుకు సిద్దంగా ఉండామన్నారు.ఎవరిపాటికి వాళ్ళు పనిచేయండి గుర్తింపు ఉంటుందన్నారు.

నాన జయంతికి రాండి :-

వెంకటగిరి పట్టణం లోని త్రిభవని సీనీమాహాల్ వద్ద ఉన్న మాజి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధనరెడ్డి జయంతి 20 తేది జరుగుతుంది రావాలని మాజీ ఎంపీపీ సింగంశెట్టి. భాస్కర్ రావు,ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి ని సగౌర్వంగ ఆహ్వానించారు.ఇక మండల ప్రజలు హాజరుకాలన్నారు.

కార్యకర్తలను గుర్తించండి...సింగంశెట్టి :-

కార్యకర్తలను గుర్తించండి వారే పోలింగ్ బూత్ లలో ఉంటారని మాజీ ఎంపీపీ,వెంకటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగంశెట్టి భాస్కరరావు అన్నారు. కార్యకర్తలు అందరూ పనిచేస్తే మేము ఉంటాం. మేమందరం కలిసి పనిచేస్తే మీరు అన్న జగన్ మోహన్ రెడ్డికి పని చేయగలుగుతారని తెలిపారు. నేను హైదరాబాద్ లో ఉన్నా 2009 నుంచి కార్యకర్తలతో మాట్లా డుతూ ఉంటా మీటింగ్ కు రెండు రోజులు ముందుగా వచ్చి నాని నేను చేయడం జరుగు తుందని చెప్పారు. మండలంలోని 54 గ్రామాలకు సంబంధించి 24 పంచాయతీలలో ఉన్న ప్రతి కార్యకర్తను కలవాలి. గ్రామాల్లో కనీసం 10 మంది నాయకులు ఉండాలి వారందరూ కలిసి ఎన్నికల బరిలో శక్తివంన లేక పనిచేస్తున్నారు పని చేస్తారు. పార్టీ కోసం పని చేస్తా పార్టీ కట్టుబాట్లకు లోబడి ఉంటా. ఏ గ్రామంలోనైనా సమస్య ఉంటే నాయకులతో కలిసి పని చేస్తే రేపు వారితో కొట్లాడి ఓట్లు వేయించుకోవచ్చు.

24వ తేదీ విస్తృత సమావేశం :-

ఈనెల 24వ తేదీ కార్యకర్తల విస్తృత సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది మీరందరూ దగ్గర ఉండి పని చేయాలని నీదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ గ్రామం నుంచి ఎవరు రావాలో ఎవరెవరికి సమాచారం ఎల్లో అందరికీ ఇవ్వండి మీ సమక్షంలోనే మాట్లాడుకుందాం బాలాయపల్లి మండలాన్ని అంచులంచులు అభివృద్ధి చేసినందుకు నేను ముందుంటా మీరు నాకు సహకరించండి కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన వెంట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వెందోటి.కార్తీక్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాయపల్లి సహకార సంఘం అధ్యక్షుడు పల్లంటి.రాంబాబు నాయుడు, గుర్రం రామ్మూర్తి యాదవ్,గోపాల్ యాదవ్, మండలంలోని నిడిగల్లు,పిగిలాం, తదితర గ్రామాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

తెలుగు గంగ కాలువ ద్వారా నీరు ఇచ్చి ఆదుకోవాలి

- **తెలుగుగంగ ఈ ఈ శ్రీనివాసులుకు వినతి పత్రాన్ని అందజేసిన కోట ఆయకట్టుదార్లు**
- **పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చిన ఈఈ శ్రీనివాసులు**

కోట, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

తెలుగు గంగ కాలువ నీరు ఇచ్చి ఆదుకోవాలని తెలుగు గంగ ప్రాజెక్టు అధికారి ఈఈ శ్రీనివాసులు కు కోట ఆయకట్టుదార్లు టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు.శ్రీనివాసులు రెడ్డి, తదితరులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలం కోట ఆయకట్టు క్రింద ఉన్న ఆయకట్టుదారులైన చెందోడు,కొక్కుపాడు, జరుగుమల్లి,వంజివాక, ఇల్లకూరుపాడు,అల్లంపాడు, కోట గ్రామస్తులు చిల్లకూరులోని తెలుగు గంగ ప్రాజెక్టు అధికారి ఈ.ఈ శ్రీనివాసులును ఉత్తమ నెల్లూరు పంచాయతీ సర్పంచ్ డి.శ్రీ లక్ష్మీ ఆధ్వర్యంలో కలిశారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు. శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కోట మండలంలోని కోట ఆయకట్టు క్రింద సుమారు 2117 ఎకరాల భూమి ఉందని,దీనిలో భాగంగా ఆయకట్టు క్రింద కొత్తచెరువు 225,తిక్క చెరువు 147 ఎకరాలు,వంజివాక చెరువు 350 ఎకరాలు,ఉత్తమ నెల్లూరు 214 ఎకరాలు,జరుగుమల్లి డైరెక్ట్ ఆయకట్టు చెరువు 369 ఎకరాలుకు చెరువు పారుదల ఉందని అన్నారు. అంతేకాకుండా ఇటీవల కురిసిన వర్షాలకు వేసుకున్న నార్లు మునిగిపోయాయని, మరల ప్రస్తుతం వరి నాట్లు వేసుకున్నామని,ఇంకా ఆ వరి నాట్లు పూర్తి కాలేదని, ప్రస్తుతం ఉన్న చెరువులో తగినంత నీరు లేకపోవడంతో కోట ఆయకట్టులో నీరు పూర్తిగా కాలువలకు అందడంలేదని వాపోయారు.తమ ఆయకట్ట పరిధిలో ఇంకా మూడు నెలలు రైతులకు నీరు అవసరం ఉన్నదని గుర్తు చేశారు.ఇప్పటికైనా ఆయకట్ట కింద ఉన్న ఆయకట్ట దారులు మీద దయవుంచి తెలుగు గంగ ద్వారా నీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ సమస్యను పై అధికారులు సీ.ఈ దృష్టికి తీసుకెళ్తానని తెలుగంగ ప్రాజెక్టు అధికారి ఈఈ శ్రీనివాసులు హామీ ఇవ్వడం జరిగిందని దువ్వూరు.శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.కోటారెడ్డి,డి.వేణుగోపాల్ రెడ్డి,ఏ.అశోక్,గోపాలయ్య తదితరులు ఉన్నారు.

కేవలం ఎన్నికల కోసమే వరద తమపై అబండాలు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

కేవలం ఎన్నికల కోసమే వరదరాజులరెడ్డి తమపై అనవసర అబండాలు వేస్తున్నారని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వరదరాజులరెడ్డి, కొండారెడ్డి దాదాపు 40 కోట్ల విలువైన దేవుని మాన్యాన్ని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఖాజేశారని ఫ్లెక్సీల కలకలం రేపారని, ధర్నాలు చేశారని, గతంలో ఆయనే తాము 1000 కోట్ల భూదందా చేశామని తెలిపారని, కానీ ఆ సమయంలో ఎందుకు ఫ్లెక్సీలు, ధర్నాలు చేయలేదని ప్రశ్నించారు. వరదరాజులరెడ్డి ఆయన ఎవరినైనా విమర్శిస్తారని, తిరిగి ఆయన అవసరం కోసం వారితోనే కలిసి పనిచేస్తారని విమర్శించారు. తాము దేవుని మాన్యం కబ్జా చేయమని స్పష్టం చేశారు. ఒక వేళ చేయాలంటే ఎన్నికల ముందు ఎవరూ చేయరని, తాము గెలిచిన తొలి రోజే చేసేవారము కాదా అన్నారు. తమకు అటువంటి ఆలోచనలు లేదన్నారు. కేవలం స్థానిక ప్రజలు, విద్యార్థుల కోసం రోడ్డు సౌకర్యం కల్పించామని తెలిపారు. గతంలో ఈ భూమిని వరదరాజులరెడ్డి అల్లుడు రామచంద్రారెడ్డే ఆక్రమించే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు.

ప్రభుత్వ ఆస్తులు పరిరక్షించాలని ధర్నా

- **మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి**

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర):

ఎమ్మెల్యే రాచమల్లు దేవుని మాన్యం స్వాహా చేశారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే అక్రమ అవినీతి భూదాహాలకు నిరసనగా భారీ ర్యాలీని ప్రొద్దుటూరు ప్రజల ఆస్తులను కాపాడుకోవాలంటూ స్థానిక నెహ్రూరోడ్డులోని కార్యాలయం నుండి గాంధీ రోడ్డు, టీబీరోడ్డు, శివాలయంరోడ్డు మీదుగా ర్యాలిగావెళ్లి తహశీల్దార్ కార్యాలయం దగ్గరకు వెళ్లి నిరసన తెలిపారు. ప్రభుత్వభూములను కాపాడాలని తహశీల్దారుకి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, గ్రామవార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రాజకీయ స్వలాభం కోసమే మాజీ ఎమ్మెల్యే వరద తమపై లేనిపోని ఆరోపణలు

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 16(శ్రీచక్ర) :

రాజకీయ స్వలాభం కోసమే తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి ఆరోపణలపై ఆయన ఘాటుగా స్పందించారు. మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అబద్దాలనే నమ్ముకున్నారని దుయ్యబట్టారు. దొరసాని పల్లె గ్రామంలోని చెన్నకేశవ స్వామి దేవాలయం ఆస్తులకు సంబంధించిన స్థలంలో కంప చెట్లు దుర్గంధం ఉండటం వల్ల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు అసౌకర్యంగా ఉందని భావించి శుభ్రం చేశామని తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వ ఆస్తులలో కంప చెట్లు దుర్గంధపూరితమైన పరిస్థితులను శుభ్రం చేసే మె తప్ప ఎలాంటి ఆక్రమణ చేయలేదన్నారు. గత 20 సంవత్సరముల క్రితం మాజీ ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి అల్లుడు రామచంద్రా రెడ్డి పాణ్యం సుబ్బరాయుడు కలిసి ఇదే స్థలాన్ని ప్లాట్లుగా వేసి విక్రయించే ప్రయత్నం శరణు ఆరోపించారు. అదే స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే వరద కుటుంబం సంరక్షించేందుకు ధర్నా చేపట్టిందంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. ఆస్తుల కోసం విజయవాడలో కులానికి చెందిన ఆడిటర్ ను హతమార్చిన ఘన చరిత్ర వరద కుటుంబానిదని తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం లో ఎక్కడైనా ఉన్న ప్రభుత్వ ఆస్తులు కంపచెట్లు దుర్గముగా ఫలితమైన పరిస్థితులు నెలకొన్నాయని తన దృష్టికి వస్తే శుభ్రం చేసే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. గతంలో పట్టణంలో చాలా చోట్ల ఇలాంటి చర్యలు చేపట్టామన్నారు. కేవలం తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ తన వ్యక్తిత్వాన్ని బలహీనపరిచే విధంగా ఆరోపణలు ఆయన తీవ్రంగా ఖండించారు. సందర్భంగా స్థానికంగా నివసిస్తున్న జయరామిరెడ్డి మాట్లాడుతూ గతంలోనే మాజీ ఎమ్మెల్యే వరద అల్లుడు రామచంద్రారెడ్డి క్లారిటీగా వేసి డబ్బులు వసూలు చేశారని తెలిపారు అందులో తాను కూడా డబ్బులు చెల్లించాలని మీడియాకు తెలిపారు. ఇదే స్థలంలో ప్రజల సౌకర్యార్థం శుభ్రం చేస్తే ఎమ్మెల్యే రాచమల్లు పై మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ఈ సమావేశంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నాగ శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రయోజనకరం జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ఫ్లాట్లు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 16(శ్రీచక్ర):

అన్ని సౌకర్యాలతో కూడిన లే అవుట్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్ వై ఓ నందన్, ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ప్రజలకు సూచించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచిత ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు మధ్య తరగతి ప్రజల కోసం అన్ని రకాల మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కలిగి పార్క్ వంటి సౌకర్యాలతో ప్రొద్దుటూరు సమీపంలోని గోపవరం వద్ద జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ఎంఐజి ద్వారా ప్లాట్లు కేటాయింపు జరుగుతోందని, ప్రభుత్వ ఉద్యోగులకు, ఫించనర్లకు రిజర్వేషన్ వుందని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. బ్యాంక్ లోన్, వివాదాలకు అవకాశం లేని ఈ ప్లాట్లను ఈ నెల 25వ తేదీ లోపు 2 విడత ఫ్లాట్లు వెబ్సైట్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని సూచించారు. మిగిలిన 282 ఫ్లాట్లలో ప్రొద్దుటూరు ప్రజలకు తొలి ప్రాధాన్యత, జిల్లా వాసులకు రెండవ ప్రాధాన్యత, మిగిలితే రాష్ట్రంలోని మిగిలిన ప్రజలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

సారిక దేవి అలంకారంలో శ్యామలాదేవి

ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 17 (శ్రీ చక్ర) :

వింజమూరు మండలంలోని ప్రధాన పట్టణంలో ప్రసన్న రెడ్డి నగర్ లో వేంచేసియున్న శ్రీహరి పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో కొలువై ఉన్న శ్యామలాదేవి కు శుక్రవారం నుండి దేవి నవరాత్రులలో భాగంగా సారికా దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. జ్ఞాన స్వరూపిణి అయిన అమ్మవారు ధరించిన పది రూపాయలే దశ మహా విద్యలని తెలిపారు. సారిక శ్యామల కలలు సంగీతం నృత్యం మొదలైన వాటిల్లో పొందడానికి ప్రధానంగా భక్తులు అమ్మవారిని ప్రార్థిస్తారని ఆలయ ప్రధాన అర్చకులు సాయి స్వామి తెలిపారు. సారిక అనే పదానికి అర్థం తీగ వాయిద్యం అనే వంతెనకు మార్గం అని అర్థం ఆమె సృష్టి యొక్క అన్ని సంగీత శబ్దాలకు స్వరూపమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం స్థానిక ఆలయ పూజారి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

వైసీపీని మరోసారి గెలిపించాలి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

రానున్న సార్వత్రిక ఎన్నికలలో 1 వార్డు ప్రజలంతా సమిష్టిగా ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కోరారు. శుక్రవారం త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు లో వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వారి సతీమణి రాచమల్లు రమాదేవి శాసనసభ అభ్యర్థిగా 3వ సారి రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని పార్లమెంటు అభ్యర్థిగా వైయస్ అవినాష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తొలి రోజు బొల్లవరంలో ప్రచారం నిర్వహిస్తే ప్రజల ఆదరణ మరువలేనిదన్నారు. గతంలో తనకు 2 పర్యాయాలు బొల్లవరంలో స్పష్టమైన మెజారిటీ ఇచ్చారని, దీనిని కొనసాగించాలని కోరారు. 1వ వార్డుకు 31 కోట్ల 81 లక్షల సంక్షేమం, 3 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కౌన్సిలర్ పందిటి సరోజమ్మ, వార్డు నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగాయని వివరించారు. కావున జరిగిన మేలును చూసి తిరిగి వైసీపీ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వార్డు కౌన్సిలర్ పందిటి సరోజమ్మ, వార్డు ఇంచార్జ్ మరియు బొల్లవరం వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గోన ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోన సరస్వతి, మాజీ కౌన్సిలర్ సౌరీ సుభాష్ రెడ్డి, నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మహిళా నాయకురాళ్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు జగనన్న ఆసరా..

realme Shot on realme X2
2024/02/16 11:42

realme Shot on realme X2
2024/02/16 11:43

రైల్వే కోడూరు, ఫిబ్రవరి 16 ((శ్రీచక్ర) :

డ్వాక్రా మహిళలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆసరా గా నిలచారని ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అన్నారు తాసిల్దారు కార్యాలయ సమావేశ మందిరంలో నాలుగో విడత ఆసరా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా మిదన్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు జగనన్న ఇచ్చిన హామీల్లో భాగంగా డ్వాక్రా మహిళలకు నాలుగో విడత ఆసరా పథకం కింద రుణమాఫీ సంబంధించి నగదును మహిళల ఖాతాల్లో జమ చేస్తారని అన్నారు డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజేసి వారిని ఆర్థికంగా ఎదిగేందుకు జగనన్న ప్రభుత్వం ముందుందని అన్నారు అనంతరం ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు అగ్ర తాంబూలాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారని ముఖ్యంగా మహిళలను ఆర్థిక శక్తిగా ఎదిగే విధంగా ఆయన పలు రకాల పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు ముఖ్యంగా రైల్వే కోడూరు పట్టణంలో పలు గ్రామ సచివాలయాలు,విలేజ్ క్లినిక్ లు ,వెల్నెస్ కార్యక్రమాలను కోట్లాది రూపాయలు వెచ్చించి అందమైన కార్యాలయాలుగా ఏర్పాటు చేసి రైల్వే కోడూరు కు కొత్త చరిత్రను సృష్టిస్తున్నారని ఆయన అన్నారు మహిళల్లో ఎంతో సుఖసంతో జీవించే విధంగా పథకాలను అమలు చేస్తున్నారని మహిళలు చూపిస్తున్న ఆదరణ మరువరానిదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమన వర్మ, వైసీపీ సీనియర్ నాయకులు అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజారెడ్డి, ఉపసర్పంచి తోట శివ సాయి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దులూరు సుబ్బరామరాజు, మైనార్టీ నాయకులు అబ్దుల్ ముజీబ్, సిడి నాగేంద్ర, రమేష్, వైసిపి ట్రేడ్ యూనియన్ నాయకులు కొప్పల శంకరయ్య, ఎంపిటిసి నూకా మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహార విందు

- అందిస్తున్న బిజెపి నాయకులు అండ్రా పరంధామి రెడ్డి

ఉదయగిరి/వరికుంటపాడు, ఫిబ్రవరి 17 (శ్రీ చక్ర) :

వరికుంటపాడు మండలంలోని మండల జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు స్థానిక బిజెపి నాయకులు అండ్రా పరంధామి రెడ్డి శుక్రవారం నాడు నుంచి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి యువతీ యువకులకు, ఉపాధ్యాయ సిబ్బందికి మా తల్లిదండ్రులు అయినా రాములమ్మ, వెంకటసుబ్బారెడ్డి జ్ఞాపకార్థంగా పదో వ తరగతి పరీక్షలు పూర్తయ్యేంతవరకు ప్రతి రోజు సాయంత్రం పూట అల్పాహార విందు అందిస్తానని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరభద్రయ్య మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు అహర్నిశలు కష్టపడి ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో కృషి చేస్తుంటారు. అందులో భాగంగా వారికి సమయం వృధా కాకుండా పాఠశాలలో ప్రత్యేకంగా సాయంత్రం పూట శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో స్థానిక బిజెపి నాయకులు అండ్రా పరంధామిరెడ్డి విద్యార్థులకు మరియు సిబ్బందికి అల్పాహార విందు ఏర్పాటు చేయటం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల సిబ్బంది ఉప్పు కొండయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రథం

- వైద్య సేవలు అందిస్తున్న కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్

మన ఉదయగిరి నియోజకవర్గ ప్రజల కోసం
మీ... కాకర్ల సురేష్
సంజీవని ఆరోగ్య రథం

ఉదయగిరి/వరికుంటపాడు, ఫిబ్రవరి 17 (శ్రీ చక్ర) :

వరికుంటపాడు మండలంలోని తూర్పు తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో స్థానిక సీతారాముల వారి కళ్యాణమండపం నందు శుక్రవారం నాడు 267వ రోజు సంజీవని ఆరోగ్య రథం వైద్య సేవలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు పలు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు పాల్గొని సంజీవిని ఆరోగ్య రథం వైద్యులు సూచనల మేరకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కూండ్ల నరసింహారావు, మారినేని మల్లికార్జున్ చేతులు మీదగా మందులు పంపిణీ చేశారు. దాదాపుగా 134 మంది గ్రామస్థులు డాక్టర్ ను వివిధ ఆరోగ్య సమస్యలతో సంప్రదించారు. వారందరికీ డాక్టర్ల సూచనలు మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ ప్రజలు పలువురు గ్రామస్తులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు ముఖ్యంగా సంజీవని ఆరోగ్య రథం అన్నా క్యాంటీన్ యువతీ యువకులకు వివిధ రకాల శిక్షణ తరగతులు వంటి కార్యక్రమాలు తోపాటు అభాగ్యులకు అండగా నిలుస్తూ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శబరి వంతెనపై ఉన్న గుంతలకు మరమ్మత్తులు

realme Shot by N. RAJESH REDDY

realme Shot by N. RAJESH REDDY
2024.02.16 16:12

శ్రీచక్ర వార్త పై స్పందించిన అధికారులు

చింతూరు, ఫిబ్రవరి 16(శ్రీచక్ర):

మండల కేంద్రం చింతూరు శబరినది వంతెన పై ఉన్న గుంతలకు మరమ్మత్తు చర్యలను అధికారులు శుక్రవారం చేపట్టారు.బుధవారం శ్రీచక్ర లో వచ్చిన "ఇదేం ఖర్మ" కథనానికి అధికారులలో కదలిక వచ్చింది.అలాగే గురువారం చింతూరు యువత వంతెన పై ఉన్న గుంతలను తాత్కాలికంగా పూడ్చి వారి మానవత్వాన్ని చాటుకున్నారు.శుక్రవారం నాడు సంబంధిత శాఖ అధికారులు బ్రిడ్జి వంతెన పై ఉన్న గుంతలకు మరమ్మత్తు చేపట్టారు.శబరినది వంతెన పై మూడు ప్రదేశాల్లో భారీ గుంతలు ఏర్పడ్డాయి.శుక్రవారం నాడు తాపీ మేస్త్రిలు ఒక గుంతకు మరమ్మత్తులు చేసారు.శనివారం నాడు మిగిలిన రెండు గుంతలకు మరమ్మత్తులు చేయడం జరుగుతుందని తెలిపారు.సంబంధిత శాఖ అధికారులు కళ్ళు తెరిచి గుంతలకు మరమ్మత్తులు చేయించడం పై వాహనదారులు,ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేశారు.అలాగే ప్రధాన రహదారుల పై ఉన్న గుంతలను సైతం సత్వరమే అధికారులు మరమ్మత్తులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

జగనన్న పాలనలో లబ్దిదారుల చెంతకే సంక్షేమం

- **ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి**
- **ప్రతి గ్రామాభివృద్ధికి ప్రత్యేక మెనిఫెస్టో**
- **అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**
- **నెల్లూరుపాలెంలో విజయీభవ యాత్ర**
- **బాధిత కుటుంబానికి రూ.50వేలు స్వంత నిధులను అందచేసిన ఎమ్మెల్యే మేకపాటి**

ఆత్మకూరు నియోజకవర్గం, ఫిబ్రవరి 17 (శ్రీ చక్ర) :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో గడప దాటకుంటానే లబ్దిదారుల చెంతకే సంక్షేమ పథకాలు అందాయని, ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసి అన్ని వర్గాలను ఆదుకున్నారని, అలాంటి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు పరిధిలోని నెల్లూరుపాళెంలో విజయీభవ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత వార్డు పరిధిలో నూతనంగా నిర్మించిన సిమెంటు రోడ్డును ఎమ్మెల్యే మేకపాటి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విజయీభవ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు పరిధిలో ఎమ్మెల్యే మేకపాటి పర్యటిస్తూ ప్రజలను జగనన్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో తెలిపిన సమస్యలు పరిష్కారమవుతున్నాయా, సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయనే అంశాలను గురించి ఎమ్మెల్యే మేకపాటి స్థానికులను అడిగి తెలుసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ దేశంలోనే ఏ ముఖ్యమంత్రి అందించలేనన్ని సంక్షేమపథకాలను ప్రజలందరికి అందచేశారని, మెనిఫెస్టోకు నిజమైన అర్థం చెప్పిన ముఖ్యమంత్రి మా జగనన్నే అన్నారు. ప్రతి పంచాయతీకి, ప్రతి వార్డును అభివృద్ధి చేసేందుకు పూర్తి సహకారం ప్రజాప్రతినిధులకు అందచేశారన్నారు. నెల్లూరుపాళెం వార్డు పరిధిలో సంక్షేమాభివృద్ధి పనుల కింద రూ.17.29 కోట్లను ప్రజలకు ముఖ్యమంత్రి జగనన్న అందచేశారని, రూ.1.85 కోట్ల నిధులను జగనన్న లే అవుట్ కు ఖర్చు చేయడం జరిగఇందని అన్నారు. స్వంత స్థలాలు కలిగిన వారికి 34.1 లక్షలు అందచేశారని అన్నారు. అంతేకాక గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.20.4లక్షలను అభివృద్ధి పనులకు అందచేసినట్లు వివరింఛారు. అంతేకాక ప్రతి వార్డును అభివృద్ధి చేసేందుకు ముందుగానే మెనిఫెస్టోను సిద్ధం చేసి ఫ్లెక్సీ రూపంలో వార్డులోనే ఏర్పాటు చేస్తున్నామని, రానున్న ప్రభుత్వంలో ఆ మెనిఫెస్టోలో చెప్పిన పనులన్నింటిని పూర్తి చేయనున్నట్లు వివరింఛారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకొచ్చిన సిమెంటు రోడ్లు, సైడు కాలువులు, శ్మశానవాటికకు మౌలిక వసతుల కల్పనతో పాటు సెంటరల్ లైటింగ్ పనులు కూడా రానున్న రోజుల్లో పూర్తి చేస్తామని హామి ఇస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ డ్డి పరిపాలనలో జరుగుతున్న సంక్షేమాభివృద్ధిని గుర్తించి ప్రజలు ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో రైతుల, మహిళా పక్షపాతిగా వారి గుండెల్లో ముఖ్యమంత్రి జగనన్న చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారని, ఆయనకు మనం ఇచ్చిన మాట ప్రకారం 175కు 175 స్థానాల్లో విజయం అందించాలని కోరారు.

స్వంత నిధులతో ఆర్థిక సహాయం..

23వ వార్డులో విజయీభవ కార్యక్రమంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు షక్ మహబూబ్ బాష అనే వ్యక్తికి బ్రెయిన్ స్ట్రోక్ తగిలి కళ్లు కనిపించడం లేదని, కుటుంబ పరిస్థితి దయనీయంగా ఉందని ఎమ్మెల్యే మేకపాటి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆమెకు రూ.50వేలు స్వంత నిధులను అందచేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కుటుంబ పెద్దను జాగ్రత్తగా చూసుకోవాలంటూ కుటుంబసభ్యులకు సూచించారు.

మర్యాదపూర్వకంగా...

విజయీభవ యాత్రలో పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆ వార్డు మాజీ కౌన్సిలర్ చెరుకూరు పద్మావతమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే మేకపాటి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకున్న బొల్లినేని

- **కుటుంబానికి అండగా నిలిచిన కొండాపురం మండల నాయకులు 1,50,000 ఆర్థిక సహాయం**
- **ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా బాధితుని పిల్లలకు విద్య అవకాశాలు కల్పిస్తాం**

ఉదయగిరి/కొండాపురం, ఫిబ్రవరి 17 (శ్రీ చక్ర) :

అన్నపూర్ణగా అభివర్ణించే ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతల బలవన్మరణాలు మరింత ఆందోళకరమని మాజీ ఎమ్మెల్యే ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. ఇటీవల కొండాపురం మండలం గొట్టి గుండాల గ్రామంలో పులివర్తి శ్రీనివాసులు అనే రైతు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఆ కుటుంబాన్ని శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు పరామర్శించారు. ఆయన ఆ కుటుంబ పరిస్థితి చూసి చెలించి పోయారు వెంటనే మండల టిడిపి నాయకులతో చర్చించి ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉండాలని తెలిపారు. బొల్లినేని వెంకట రామారావు వారికి 25 వేల ఆర్థిక సాయం చేయగా మండల పార్టీ నాయకులు అందరూ కలిసి లక్ష 25 వేల రూపాయలు కలుపుకొని ఒక లక్ష 50 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. అలాగే వారి పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివించే బాధ్యత తాను తీసుకుంటానని ఆ కుటుంబానికి మాజీ శాసనసభ్యులు బొల్లినేని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఈ ఘటనతో అర్థమవుతుందన్నారు. రైతుల సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సాగుకు సబ్సిడీలు పంటలకు గిట్టుబాటు ధరలు ఇచ్చి రైతుకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ఈ సంఘటనను ప్రభుత్వం తీవ్ర అంశంగా పరిగణించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రైతుకు రైతే సాయం చేసుకోవాలి..

పులివర్తి శీను అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబాన్ని చూసిన బొల్లినేని వెంకట రామారావు చెలించి పోయారు . ఎన్ని కష్టనష్టాలు వచ్చినా రైతులు ఆత్మహత్య చేసుకోవద్దని ఆయన తెలిపారు. ఇటువంటి సంఘటన జరిగినప్పుడు రైతులంతా ఆ కుటుంబానికి అండగా నిలబడాలన్నారు. ఆ కుటుంబానికి సాయం అందించేందుకు అందరూ ముందుకు వస్తారని ఆశిస్తున్నానని అన్నారు. టిడిపి మండల నాయకులంతా ఆ కుటుంబానికి అండగా ఉండి ఎటువంటి కష్టం రాకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మామిళ్ళపల్లి ఓంకారం, క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరి వెంకటాద్రి నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి యారవ కృష్ణయ్య, బద్దిపూడి మాచర్ల, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు తలపనేని లక్ష్మీనారాయణ, పోలినేని రమేష్ ,గద్దె రామకృష్ణ, చాగంటి కృష్ణ, వేములపాటి మణి రామ్మోహన్ నారాయణ చెంచు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీఅచ్చమ్మ పేరంటాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

దెందులూరు, ఫిబ్రవరి 16(శ్రీచక్ర) :

గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రజా సేవకుడు డి పి ఆర్ అమ్మవారిని కోరి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం గాలయగూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా డిపిఆర్ అమ్మవారిని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

క్రమశిక్షణ,ఉన్నత విద్య, పట్టుదలతోనే బంగారు భవిష్యత్తు

- **ట్రస్ట్ అధినేత తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్**

ఉదయగిరి/కొండాపురం, ఫిబ్రవరి 17 (శ్రీ చక్ర) :

కొండాపురం మండల కేంద్రములో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలుర వసతి గృహమును సందర్శించి, విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఒక్క ఇన్వర్టర్ ను, 36 లైట్స్, 4 ఫ్యాన్లు, 30 కిటికీలకు దోమతెర మెస్సులను అమర్చుట కొరకు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే మండలంలోని మండల ఏపీ మోడల్ స్కూల్ ను ఆయన సందర్శించి, స్కూల్ ప్రాంగణంలో సరస్వతి దేవి విగ్రహ నిర్మాణము కొరకు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో ముచ్చటించి, మాటమంతి కలిపి వారి భవిష్యత్తులో ఉన్నత విద్య గురించి మార్గ నిర్దేశం చేసి, ఉన్నత లక్ష్యాలు, క్రమశిక్షణతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలినేని చంద్రబాబు నాయుడు, దాసరి అశోక్, నర్రా నారాయణ, చిమ్మిలి మాల్యాద్రి, వేములపాటి హరిబాబు, కామేపల్లి వెంకట కొండయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం

- **రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్**
- **వీరవాసరం, ఉత్తర పాలెం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు**

వీరవాసరం, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం, ఉత్తర పాలెం గ్రామంలో శుక్రవారం సుమారుగా రెండు కోట్ల 12 లక్షల నిధులతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను, అదే మాదిరిగా నిర్మించనున్న పలు పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. ముందుగా 43 లక్షల 60 వేల నిధులతో వీరవాసరం ఎల్లమ్మ చెరువు వద్ద నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని , 23 లక్షల 94 వేల నిధులతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, 40 లక్షల నిధులతో నిర్మించిన సంత మార్కెట్ షెడ్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం వీరవాసరం పెదపేటలో 60 లక్షల నిధులతో నిర్మించే సిసి డ్రెన్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. తదనంతరం ఉత్తర పాలెం గ్రామంలో 43 లక్షల 60వేల తో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. ప్రతి గ్రామంలో కూడా సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను చేపట్టడం జరిగిందని, ఇప్పటికే పలు గ్రామాలలో పనులు పూర్తి కావడం జరిగింది అన్నారు. ముఖ్యంగా ఉత్తర పాలెం గ్రామంలో నూతన సచివాలయ నిర్మాణాన్ని జరుపుకోవడం జరిగిందని, దీని విలువ సుమారుగా కోటి రూపాయలు ఉంటుందని అన్నారు. సచివాలయ నిర్మాణానికి 43 లక్షల అరవై వేల నిధులను ఖర్చు చేస్తే, ఈ భవన నిర్మాణానికి సెంటు 10 లక్షలు పలికే ఏడు సెంట్లు భూమిని ఇచ్చిన దాతలు చెన్ను సత్యనారాయణ, కోడి వీరన్న, సిహెచ్ వెంకట సత్యనారాయణ, కోడి అప్పారావు, పులి మురళీకృష్ణ లను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉంటే వాటిని ఖబ్జా చేసే వారు ఉన్నారని, కానీ గ్రామంలో దాతలు తమ సొంత స్థలాలను ప్రజల కోసం ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వడం ఎంతో సంతోషకరమని అన్నారు. అనంతరం గ్రామంలోని పలువురు లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కోటిపల్లి బాలదుర్గ నాగమల్లేశ్వరరావు ,జే సి ఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వ్యవసాయ మండల సలహా సంఘం అధ్యక్షులు గొలగాని సత్యనారాయణ, వీరవాసరం సర్పంచ్ చికెలే మంగతాయారు ,ఉత్తర పాల%శీ% సర్పంచ్ కోడె వరలక్ష్మి, వైఎస్ఆర్సిపి నాయకులు నూకల కనకారావు ,వేగేసిన భాను వర్మ, కోడి అప్పారావు ,వేగేశ్న వర్మ రాజు, బొంతు రమేష్, వీరవల్లి కనక ఉషారాణి, బోను జ్యోత్స్నాదేవి, కొలు పూరి గౌరీ, పాల లక్ష్మి కుమారి, కోడి వీరన్న ,కందుల సురేష్ , చవాకుల సత్యనారాయణమూర్తి, కొట్టి కుటుంబరావు ,నేతల జ్ఞాన సుందరరాజు.

ఘనంగా గాలాయగూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం

- నేటి నుంచి 24వ తేదీన వరకు అచ్చమ్మ తల్లి ఉత్సవాలు
- అమ్మవారిని సందర్శించుకోనున్న ఐదులక్షల మంది భక్తులు
- బారీ ఏర్పాట్లు చేసిన పోలీసు ఉన్నతాధికారులు

దెందులూరు. ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మి గా పేరుపొందిన గాయకుడు శ్రీ గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కనులు పండుగ ప్రారంభమైంది. దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి నూజివీడు డిఎస్పి మురళీకృష్ణలు ఉత్సవాలను ప్రారంభించారు. గాలయిగూడెం గ్రామానికి చెందిన ప్రముఖులు దాత మణికంఠ కన్స్ట్రక్షన్స్ అధినేత గంట కోటేశ్వరరావు అచ్చమ్మ దంపతులు గంటా సుబ్బారావుల సహకారంతో నూతనంగా నిర్మించిన రోడ్డును ఆలయ కమిటీ సభ్యులతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ప్రారంభించారు. పేరంటాలమ్మ తల్లి కి ఆలయ కమిటీ సభ్యులు పసుపు కుంకుమ సారే బోనాలు సమర్పించి రకరకాల పుష్పాలతో అమ్మవారిని సిద్ధం చేసి భారీ విద్యుత్ అలంకరణ సెట్టింగ్లతో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. లక్షలాది మంది అమ్మవారిని దర్శించుకోవడంతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాదిమంది దర్శనానికి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ అన్ని చర్యలు తీసుకోవడంతో ప్రశాంతంగా మొదటి రోజు దర్శనాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి తన నియోజవర్గంలో ఉండడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఉత్సవాలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ గట్టి బందోబస్తుతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు అన్ని జాగ్రత్తలు తీసుకోవడంతో ఉత్సవాలు అంగరంగ వైభవంగా కనులు పండుగ కొనసాగుతున్నాయి.

రోడ్డు భద్రతలను అతిక్రమిస్తే చర్యలు తప్పవ్

- రోడ్డు భద్రత మాసోత్సవాల 2కే నడక

భీమవరం, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

రోడ్డు భద్రతలను అతిక్రమిస్తే తప్పవని, కఠిన శిక్షలు కూడా ఉన్నాయని భీమవరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రమణ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, రవాణా శాఖ అధ్వర్యంలో డిఎన్నార్ వాకర్స్ అసోసియేషన్ 100 మంది సభ్యులతో 35వ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా 2కే వాక్, సదస్సు ప్రతిజ్ఞ నిర్వహించారు. రమణ మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు పిల్లలకు తల్లిదండ్రులు మోటార్ సైకిళ్ళు ఇవ్వరాదని, మద్యం తాగి వాహనం నడపడం నేరమని, రవాణా శాఖ అధికారులు 24 గంటలు పహారా చేస్తున్నారని, వాహనాలు వేగంతో అతిక్రమిస్తే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పల్లారాం సీతారాం రాజు, కొప్పినిడి సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ రవాణ శాఖ అమలు చేస్తున్న నిబంధనలు మన రక్షణ కోసమేనని, వాహనదారులు అతి జాగ్రత్తగా నడపాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. అనంతరం 2 కే వాక్ నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బలక్ష్మి, చౌదరి, పి మణి బాబు, ఎండి బషీర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటియుసి అధ్వర్యంలో గ్రామీణ భారత బందుకు మద్దతు

భీమవరం, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక చర్యలను నిరసిస్తూ, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఏ టి యు సి అధ్వర్యంలో, గ్రామీణ భారత బందు మరియు దేశవ్యాప్త కార్మికుల సమ్మె సందర్భంగా భీమవరంలో మహా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా కార్యదర్శి చేల్లబోయిన రంగారావు మరియు మునిసిపల్ వర్కర్స్ రాష్ట్ర కార్యదర్శి కిల్లారి మలేశ్వర రావు మాట్లాడుతూ స్వామినాథ్, కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, రైతుల రుణాలను మాఫీ చేయాలని, నాలుగు లేబర్ కోర్డ్స్ ను రద్దు చేయాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలని, ఆహారభద్రత చట్ట అమలు చేయాలని, పంటల భీమా పథకం వెంటనే అమలు చేయాలని, క్రొత్తగా వచ్చిన భూ వ్యజమన్య చట్టం రద్దు చేయాలని, కౌలు రైతులకు నష్టపరిహారం మరియు భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి. సత్యనారాయణ, నిలాపు శ్రీను, రాము మరియు మొదలైన వారు పాలుగొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకను వెలికి తీసేందుకు వార్షికోత్సవ వేడుకలు దోహదం

- మోడరన్ ప్రైమరీ స్కూల్ అకాడమీ డైరెక్టర్ రమాదేవి
- మోడరన్ ప్రైమరీస్కూల్లో ఘనంగా వార్షికోత్సవం

రామచంద్రపురం, ఫిబ్రవరి16(శ్రీచక్ర) :

విద్యార్థుల్లో మానసిక ఉల్లాసానికి, సృజనాత్మక కళల పట్ల మక్కువ పెంచడానికి క్రమం తప్పకుండ ప్రతీ విద్యాసంవత్సరం వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు మోడరన్ ప్రైమరీ స్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి అన్నారు. శుక్రవారం స్థానిక ముచ్చిమిల్లిలో ఉన్న మోడరన్ ప్రైమరీ స్కూల్ లో కోలాహాలంగా జరిగిన వార్షికోత్సవంలో చిన్నారులకు జరిగిన పట్టా ప్రధానోత్సవం చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్బంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు కనుల పండుగగా సాగాయి. అనంతరం మోడరన్ విద్యాసంస్థల హైస్కూల్, ఇంటర్ విద్య అభ్యసించి ఇటీవలే ఎస్.ఐ.పోస్టుకు ఎంపికైన కారుమూరి సూర్యవంశీ,మేడిశెట్టి లక్ష్మి సత్యవతిలను మోడరన్ విద్యాసంస్థల అధినేత ఇన్స్పైరింగ్ ఐకాన్ పురస్కారంతో సత్కరించారు. అలాగే పది సంవత్సరాలుగా మోడరన్ లో విద్య అభ్యసిస్తున్న 12 మంది పేరెంట్స్ ని డివోటెడ్ పేరెంట్స్ అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా మోడరన్ అధినేత లయన్ జి.వి.రావు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ప్రజ్ఞాపాటవాలు చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోడరన్ స్టాఫ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన టిడిపి, జనసేన నాయకులు

భీమవరం, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

మాట ఇచ్చారు అంటే మడం తిప్పేదే లేదు అంటూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో పరిపాలన చేస్తూ, ప్రతి కుటుంబానికి అండగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం కొణితివాడ గ్రామానికి చెందిన టిడిపి ,జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శుక్రవారం రాత్రి ఆ గ్రామ వైస్ సర్పంచ్ నాగరాజు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ఆయన కండువా కప్పి వారిని స్వాగతించారు పార్టీలో చేరిన వారిలో బొంతు శ్రీను, కుక్కల శ్రీను, బొంతు సత్యలక్ష్మి, కంకటాల సత్యవతి, బొక్క భవాని, బొంతు వరలక్ష్మి, కంకటాల వెంకటేష్, గుబ్బల మాసయ్య, బొంతు లక్ష్మి, కుక్కల శ్రీను, వెంకాయ్యల సత్యనారాయణ, జవాది కనకారావు, చిన్నమిల్లి తాతాజీ, సీలం సంజయ్, కొడమంచిలి ప్రకాష్, మాంద్రు గోపి, వర్దనపు చిట్టిబాబు, ముప్పిడి నరేష్, కండెల్లి శ్రీను, రమేష్, యార్లగడ్డ నరేష్, రాపాక అశోక్ తదితరులు ఉన్నారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జెసిఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ తదితరులు ఉన్నారు.

ఎస్ఆర్కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లా రవాణా శాఖ ఆధ్యర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

భీమవరం, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) :

రహదారుల భద్రతపై యువత విస్తృత అవగాహన కలిగి ఉండాలని, అమ్మ జన్మనిస్తే – హెల్మెట్ పునర్జన్మ నిస్తుందని జిల్లా రవాణా అధికారి టి. ఉమామహేశ్వరరావు అన్నారు. 2024 జనవరి 20 నుండి ఫిబ్రవరి 19 వరకు జుతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఎస్ ఆర్ కె ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లా రవాణా శాఖ ఆధ్యర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి టి.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ స్థాయి రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన వారిలో 60 శాతం మంది విద్యార్థులు, యువత ఉన్నారన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించని కారణంగా ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్నారనే విషయాన్ని విద్యార్థులు, యువత గమనించాలని కోరారు. డ్రైవింగ్ చేసే ప్రతి వ్యక్తి తన కుటుంబ సభ్యలను గుర్తు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని, వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పని సరిగా పెట్టుకోని డ్రైవింగ్ చేయడం వల్ల క్షేమంగా ఉంటుందన్నారు, అమ్మ జన్మనిస్తే – హెల్మెట్ పునర్జన్మ నిస్తుందన్నారు. మద్యం సేవించి వాహనం నడపడంతో ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందని, మన జీవుతాన్ని కాపాడుకుంటూ ఎదుటి వ్యక్తిలా ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత మన అందరి పై ఉందని తెలిపారు. విద్యార్థులు వాహనాలను నడిపే సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలను కూడా గమనించి డ్రైవింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మురళీకృష్ణంరాజు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆర్.కృష్ణచైతన్య, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, ఎస్ ఆర్ కె ఆర్ ఇంజినీరింగ్ కళాశాల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సిహెచ్. వెంకటేశ్వరరావు, కెఎస్. ప్రసాద్, కళాశాల విద్యార్థులు, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మంగళగిరి కార్యాలయానికి రామచంద్రపురం తటస్థ నేతలకు పిలుపు

రామచంద్రపురం, ఫిబ్రవరి16(శ్రీచక్ర) :

ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో టీడీపీ ఒకపక్క అసెంబ్లీ టిక్కెట్లు విషయంలో ఆచుతూచి నిర్ణయం తీసుకోనుండగా మరో పక్క పార్టీలో తటస్థంగా ఉన్న నేతలపై దృష్టి పెట్టింది.ఇందులో బాగంగా రామచంద్రపురం నియోజకవర్గంలో ఇటీవల వర్గవిబేధాలు కారణంగా ఇప్పటి వరకు తటస్థంగా ఉన్న పలువురు నేతలకు మంగళగిరి ప్రధాన కార్యాలయం నుండి పిలుపు రావడంతో పలువురు టీడీపీ సీనియర్ నేతలు శుక్రవారం మంగళగిరి తరలివెళ్ళారు. దీంతో అక్కడకు వెళ్ళిన వారితో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చం నియోజకవర్గం పరిస్థితిపై ఆరా తీసి అక్కడ పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అలాగే రామచంద్రపురం నుండి తరలివెళ్ళిన నేతలు సైతం తమ మనోబావాలను పార్టీ అద్యక్షులు ముందు ఉంచడంతో విషయం గ్రహించిన రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు స్పందించి పార్టీకి సేవలందించిన ప్రతీ ఒక్కరికీ పార్టీలో తగిన గుర్తింపు తోపాటు సముచిత స్థానం ఎప్పుడూ ఉంటుందని బరోసా ఇచ్చినట్లు మంగళగిరి వెళ్ళిన టీడీపీ సీనియర్ నేత,మాజీ జెడ్పీ వైఎస్ చైర్మన్ , చింతపల్లి వీరభద్రరావు తెలిపారు .మంగళగిరి వెళ్లిన వారిలో టీడీపీ నేతలు రామచంద్రపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ,కె.గంగవరం మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రవికుమార్, నండూరి ఫణికుమార్, కొత్తపల్లి శ్రీను, కాజులూరు మండల టీడీపీ మాజీ అద్యక్షులు సలాది సాయిబాబా,బలుసు శివప్రసాద్, మరివాడ చిన్ని కృష్ణ, జగత రమణ, నందికోళ్ల అన్నవరం తదితరులు ఉన్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**